శనివారం 26.04.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక -29 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00





భారత అంతరిక్ష పితామహుడిగా పేరొందిన కస్తూరి రంగన్ గారి మృతి దేశానికి తీరనీయ లోటు. ఆయన చూపిన దారిలో వేలాది మంది శాస్త్రవేత్తలు నడుస్తున్నారు. గొప్ప వ్యక్తిత్వం, విలక్షణ విజ్ఞానం కలిగిన మహనీయుడికి కృతజ్ఞతా నివాళులు.


ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ




## ఉగ్రవాదంపై పోరులో

# కేంద్రానికి అండగా ఉంటాం

- ఏ నిర్ణయం తీసుకున్నా ఏపీ ప్రభుత్వం, ప్రజలు మీ వెంటే..
- ప్రధాని నరేంద్రమోదీని కలిసి సంఘీభావం తెలిపిన సీఎం చంద్రబాబు
- రాజధాని నిర్మాణం పనుల పున:ప్రారంభానికి ప్రధానికి ఆహ్వానం



న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్): ఉగ్రవాదంపై పోరాటంలో కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ప్రభుత్వం అండగా నిలుస్తారని, ఉగ్రవాదులకు సరైన సమాధానం చెప్పేలా కేంద్రం తీసుకునే ఎలాంటి నిర్ణయానికైనా కట్టుబడి ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాని నరేంద్ర మోదీతో అన్నారు. పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రదాడి తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని చెప్పారు. శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఈమేరకు తన సంఘీభావాన్ని తెలిపారు. ఉగ్రవాదులది పిరికిపంద చర్య అని, హింసను ఖండిస్తున్నామని ఈ సందర్భంగా అన్నారు. మిగతా 2లో...

## పిఠాపురం అభివృద్ధికి శంకుస్థాపనల పర్వం

- రూ.100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం - ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



పిఠాపురం ( జర్నలిస్ట్ ఫైల్ ) : పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సమష్టిగా పని చేస్తుందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధే తమ ధ్యేయమని, అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. శుక్రవారం పిఠాపురం పర్యటన సందర్భంగా వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ. 34 కోట్లతో శంకుస్థాపన చేశారు. ఓపీ, మార్చురీ వార్డులు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్, ఆధునిక మెషీన్ల ఏర్పాటు చేపడుతున్నారు. ఆసుపత్రిలో డెర్మటాలజీ, ఈఎన్టీ, ఆప్తమాలజీ, రేడియాలజీ, పెథాలజీ విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. 66 పోస్టుల మంజూరు జరిగింది. ఈ ఆసుపత్రి ద్వారా 3 లక్షల మందికిపైగా ప్రజలకు మెరుగైన వైద్యం లభించనుంది.

గతంలో గొల్లప్రోలు సభలో ఇచ్చిన హామీ మేరకు ఉప్పాడ కొత్తపల్లిలో రూ. 2 కోట్లతో టీటీడీ కళ్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీని ద్వారా పది వేల కుటుంబాలు తక్కువ ఖర్చుతో శుభకార్యాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుంది.

చేబ్రోలు గ్రామంలో 150 ఏళ్ల చరిత్ర గల శ్రీ సీతారామస్వామి ఆలయంలో రూ. 48 లక్షలతో కాలక్షేప మందిరం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గొల్లప్రోలు ఆలయ ప్రాకార మండప నిర్మాణానికి రూ. 1.32 కోట్లతో పనులు ప్రారంభించారు.

**రైతులకు మద్దతు - ఉపాధికి అవకాశాలు** : ఉచితంగా 2 వేల టార్పాలిన్లు పంపిణీ చేశారు. కుట్టుమిషన్ శిక్షణ పథకంలో భాగంగా 3,456 మహిళలకు రూ. 8.64 కోట్ల విలువైన మిషన్లు అందజేశారు. వ్యవసాయ యంత్రపరికరాల పంపిణీలో డ్రోన్లు, పవర్ టిల్లర్లు, రోటోవేటర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు ఉన్నాయి. మొత్తం రూ. 1.46 కోట్ల విలువైన పరికరాలు పంపిణీ చేశారు.

ఉపాధి హామీ పథకం కింద రూ. 18.02 కోట్లతో 276 సిమెంట్ రోడ్లు, రూ. 3 కోట్లతో బీటీ రోడ్లు, రూ. 8.68 కోట్లతో 431 గోకులాలు నిర్మించారు. 5 వేల మందికి ఉపాధి కల్పించారు. త్వరలో మరో రూ. 21.58 కోట్ల రహదారి పనులు ప్రారంభించనున్నట్టు తెలిపారు.

**పిఠాపురం పట్టణ అభివృద్ధికి నిధుల మంజూరు** : జగ్గయ్యచెరువులో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని, పారిశుధ్య పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. పిఠాపురం మున్సిపాలిటీకి రూ. 3 కోట్లు, గొల్లప్రోలు పంచాయతీకి రూ. 1 కోటి మంజూరు చేసినట్లు తెలిపారు. రైల్వే వంతెన నిర్మాణం త్వరలో ప్రారంభమవుతుందన్నారు. మిగతా 3లో...

## అక్రమార్కులైన ప్రభుత్వ వైద్యులపై

# చర్యలకు ఆదేశం



- తప్పుడు హాజరు, అక్రమ వైకల్య ధృవ పత్రాల జారీ, అవినీతి, విధుల పట్ల నిర్లక్ష్యానికి పాల్పడ్డారని ఆరోపణలు
- అవకతవకలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే
- సమగ్ర విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్ యాదవ్

అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : బాధ్యతాయుతమైన పదవుల్లో ఉంటూ దారితప్పి వ్యవహరించారన్న ఆరోపణలొచ్చిన ఆరుగురు ప్రభుత్వవైద్యులపై సమగ్ర దర్యాప్తు జరిపి తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టాలని వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారంనాడు ఆదేశించారు. విధులకు హాజరు కాకుండా వచ్చినట్లు హాజరు రిజిస్టర్లో సంతకం చేయడం, సంవత్సరం పాటు అనుమతి లేకుండా విధులకు గైరు హాజరు కావడం, లంచాలు తీసుకుని తప్పుడు వైకల్య ధృవ పత్రాల్ని జారీ చేయడం మరియు విధుల పట్ల నిర్లక్ష్యం వహించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారన్న ఆరోపణలపై విచారణకు మంత్రి ఆదేశించారు. వీటిలో రెండు ఆరోపణలపై అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) ప్రాథమిక విచారణ జరపడం గమనార్హం.

**తప్పుడు హాజరు** : గుడివాడలోని ప్రభుత్వ ఏరియా మిగతా 3లో...

## ఇస్రో మాజీ ఛైర్మన్

# కస్తూరి రంగన్ కన్నుమూత



బెంగళూరు (జర్నలిస్ట్ ఫైల్): ఇస్రో మాజీ ఛైర్మన్ డాక్టర్ కస్తూరి రంగన్ కన్నుమూశారు. గత కొంత కాలంగా వృద్ధాప్య సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్న ఆయన బెంగళూరులోని తన నివాసంలో 84 ఏళ్ల వయస్సులో తుదిశ్వాస విడిచారు.

"కస్తూరి రంగన్ ఈ ఉదయం బెంగళూరులోని తన నివాసంలో స్వర్గస్తులయ్యారు. ఏప్రిల్ 27న అంతిమ నివాళులు అర్పించేందుకు ఆయన భౌతిక కాయాన్ని రామన్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఆర్ఆర్ఐ)లో ఉంచుతారు" అని అధికారులు తెలిపారు.

కస్తూరి రంగన్‌కి ప్రధాని మోదీ నివాళులు అర్పించారు. 'కస్తూరి రంగన్ ఇస్రోకు ఎంతో శ్రద్ధతో సేవలు అందించారు. భారత అంతరిక్ష కార్యక్రమాలను సరికొత్త శిఖరాలకు నడిపించారు. జాతీయ విద్యా విధానాన్ని రూపొందించినందుకు భారతదేశం ఎల్లప్పుడూ ఆయనకు కృతజ్ఞతతో ఉంటుంది' అని అన్నారు.

**కీలక పదవులు** : కస్తూరిరంగన్ గతంలో – జేఎన్‌యూ ఛాన్సలర్‌గా, కర్ణాటక నాలెడ్జ్ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో ఛైర్మన్‌గా పనిచేశారు. 2003–09 మధ్య కస్తూరి రంగన్ రాజ్యసభ సభ్యుడిగా సేవలందించారు. 2004 నుంచి 2009 మధ్య కాలంలో బెంగళూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. మోదీ సర్కార్ తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం మిగతా 3లో...

## బీసీ యువత ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రం ఆకస్మిక తనిఖీ
- వంట గది, విశ్రాంతి గదుల పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి ఆదేశం
- బోధనా సౌకర్యాల కల్పనపై అభ్యర్థుల సంతృప్తి
- అత్యుత్తమ ఫలితాలు సాధించండి
- అభ్యర్థులతో మంత్రి సవిత


3 లో



విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) : బీసీ యువత ఉన్నతే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. కార్పొరేట్ కు ధీటుగా సివిల్ సర్వీసెస్ శిక్షణా కేంద్రలో బోధనా సదుపాయలు కల్పించామన్నారు. విజయవాడలోని గొల్లపూడిలో ఉన్న బీసీ భవన్ లో బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్ సర్వీసెస్ శిక్షణ కేంద్రాన్ని మంత్రి సవిత శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వంట గదిని పరిశీలించారు. అనంతరం అభ్యర్థుల విశ్రాంతి గదులను, బాత్ రూమ్ లను, పరిశీలించారు. అదే సమయంలో సీ సెట్ పరీక్ష జరుగుతున్న తరగతిని కూడా పరిశీలించారు. ఎంతమంది విద్యార్థుల పరీక్షకు హాజరయ్యారని కో ఆర్డినేటర్ సాగర్ ను అడిగి తెలుసుకున్నారు. పక్క గదిలో ఉన్న డిజిటల్ లైబ్రరీని సందర్శించి, అక్కడున్న పలువురు అభ్యర్థులతో మంత్రి

• వివరాలు 2 లో

## రేపు 'మత్స్యకారుల సేవలో' పథకం ప్రారంభం



- శ్రీకాకుళం జిల్లాలో శ్రీకారం చుట్టనున్న సీఎం చంద్రబాబు
- సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం
- ఒక్కో మత్స్యకార కుటుంబానికి రూ.20,000 అందజేత
- 1,29,178 కుటుంబాలకు రూ. 258 కోట్ల లబ్ది
- మరో ఎన్నికల హామీని నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం

## చంద్రబాబు బ్రాండ్‌తో

# ఉక్కు రంగంలో పెట్టుబడులు



- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్
- ముంబైలోని ఇండియా స్టీల్ 2025 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న టి.జి భరత్ బృందం
- మంత్రి టి.జి భరత్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం
- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలను వివరించిన మంత్రి

2 లో

అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ): ఉక్కు రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్‌లో మంచి అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. భారత ఉక్కుమంత్రిత్వ శాఖ మరియు ఫిక్కి ఆధ్వర్యంలో ముంబైలోని బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇండియా స్టీల్ 2025 పేరుతో ఉక్కు రంగంపై 6వ అంతర్జాతీయ ప్రదర్శన - సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టి.జి భరత్ బృందం పాల్గొనింది. ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొనేందుకు దేశ, విదేశాల నుండి పెద్ద పెద్ద స్టీల్ కంపెనీల ప్రతినిధులు వచ్చారు.

## రైతుల అవసరాలే ప్రభుత్వానికి

# ప్రథమ ప్రాధాన్యం



- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) : జలవనరుల శాఖ పనితీరును బలోపేతం చేయడం, ప్రాధాన్యత ప్రాజెక్టుల పురోగతిని వేగవంతం చేయడం లక్ష్యంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని జలవనరుల క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి. సాయిప్రసాద్, మిగతా 2లో...

## త్వరితగతిన జాతీయ రహదారులు,

# రైల్వే ప్రాజెక్టుల పనులు



- జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులపై మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్ష
- భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించుకుని, నిర్ణీత కాల వ్యవధిలో ప్రాజెక్టులను పూర్తి చేయాలని మంత్రి ఆదేశం
- 3 నెలల్లో జాతీయ రహదారుల పెండింగ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం తీసుకురావాలని అధికారులకు ఆదేశం
- డిసెంబర్ 2026 నాటికి జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలన్న మంత్రి..
- గ్రీన్ ఫీల్డ్ పోర్టులతో జాతీయ రహదారులు, రైల్వే అనుసంధానంపై మంత్రి సమీక్ష

మిగతా 2లో...

## పాకిస్తాన్‌లో ఆంధ్రులు స్వదేశానికి వచ్చేందుకు సహకరిస్తాం


- మంత్రి కొండపల్లి శ్రీనివాస్



## సిక్కింలో చిక్కుకున్న 1000 మంది పర్యాటకులు

# మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

- ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన గత ప్రభుత్వం
- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్
- ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ప్రారంభించిన మంత్రి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్



అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) : రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియకు సంబంధించి ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం( ఓబిఎంఎంఎస్ ) వెబ్ సైట్ ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు, దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సారధ్యంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి కృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబరస్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు. గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను, మిగతా 2లో...

## సిక్కింలో చిక్కుకున్న
# 1000 మంది పర్యాటకులు



**సిక్కిం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఈశాన్య భారతదేశంలోని ఉత్తర సిక్కింలో ప్రకృతి వైపరీత్యం కారణంగా పెద్ద సంఖ్యలో పర్యాటకులు చిక్కుకుపోయారు. మున్షితాంగ్ ప్రాంతంలోని లాచెన్-చుంగ్‌తాంగ్ రోడ్డు, లెమా/బాబ్ వద్ద గురువారం భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఈ విపత్తు సంభవించింది. గాంగ్టక్ నుండి చుంగ్తాంగ్ వరకూ సుమారు 100 కి.మీ. ప్రాంతంలో నిరంతర వర్షాలు కురుస్తున్నందున పరిస్థితి మరింత దిగజారింది. దీంతో ఆయా ప్రాంతాలకు సందర్శకులకు అనుమతిని రద్దు చేశారు అధికారులు.

కొండచరియలు విరిగిపడిన కారణంగా ప్రభావిత ప్రాంతాల్లో దాదాపు 1,000 మంది పర్యాటకులు చిక్కుకుపోయారని పోలీసు అధికారులు ధృవీకరించారు. కఠినమైన వాతావరణ పరిస్థితులు, కొండచరియలు విరిగిపడటం వల్ల చుంగ్‌థాంగ్‌లో రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. దాదాపు 200 పర్యాటక వాహనాలు చిక్కుకుపోయాయి. దీంతో అధికారులు ప్రయాణికులను సమీపంలోని గురుద్వారాకు తరలించి బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకూ ఉత్తర సిక్కింకు పర్యాటకులను పంపవద్దని అధికారులు అన్ని టూర్ ఆపరేటర్లను ఆదేశించారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. పరిస్థితులు మెరుగుపడే వరకు సందర్శకులు, స్థానికులు నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# రేపు 'మత్స్యకారుల సేవలో' పథకం ప్రారంభం

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలో సంక్షేమ పాలన సూపర్ స్పీడ్ లో దూసుకెళ్తోంది. పదివేళ్లలోనే అనేక ఎన్నికల హామీలను నెరవేర్చుతూ కూటమి ప్రభుత్వం మంచి పరిపాలనకు నిదర్శనంగా నిలుస్తోంది. పింఛన్ల పెంపు నుంచి అన్న క్యాంటీన్ల పునఃప్రారంభం వరకు వివిధ రంగాల్లో కీలక కార్యక్రమాలు చేపట్టింది. తాజాగా మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఆర్థిక భరోసా కల్పిస్తూ 'మత్స్యకారుల సేవలో…' పేరుతో కొత్త పథకాన్ని ప్రారంభించనుంది.

ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు 61 రోజుల వేట నిషేధ కాలంలో ప్రతి మత్స్యకార కుటుంబానికి రూ. 20,000 చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. రేపు శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని బుడగట్లపాలెంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ పథకాన్ని అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 12 తీర ప్రాంత జిల్లాల్లో సముద్రం వేట ఆధారంగా జీవించే 1,29,178 కుటుంబాలకు మొత్తంగా రూ. 258 కోట్ల ఆర్థిక లబ్ధి చేకూరనుంది. గతంలో వేట విరామ సమయంలో ప్రభుత్వం ఇచ్చిన రూ. 10,000ను ఇప్పుడు రెట్టింపు చేయడం గమనార్హం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చినట్టు ప్రభుత్వం మరోసారి నిరూపించింది.

**మత్స్యకారుల సంక్షేమానికి టీడీపీ కట్టుబాటు :** రాష్ట్ర విభజన అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే వేట నిషేధ సమయంలో భృతిని ప్రవేశపెట్టింది టీడీపీ ప్రభుత్వం. అప్పట్లో మత్స్యకారుల సంక్షేమానికి రూ. 788 కోట్ల ఖర్చు చేసింది. వలలు, పడవలు, ఐస్ బాక్సుల పంపిణీతో పాటు మత్స్యకారుల పిల్లల విద్య కోసం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో 6 రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసింది.

**ఆక్వారంగానికి పెద్దపీట :** 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఆక్వారంగ అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేసింది. స్వర్ణాంధ్ర-2047 విజన్ లక్ష్యాన్ని సాధించేందుకు ఆక్వారంగాన్ని గ్రోత్ ఇంజిన్‌గా ఎంచుకుంది. రాష్ట్రంలో 68,396 మంది మత్స్యకారులకు నెలనెలా పింఛన్లు అందిస్తున్నది. 18 నుంచి 60 ఏళ్ల లోపు వయసున్న మత్స్యకారులు వేట సమయంలో మరణిస్తే వారి కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తోంది. గత ఏడాది చనిపోయిన 63 మంది మత్స్యకారుల కుటుంబాలకు



ఈ సాయం అందించగా, మరో 80 కుటుంబాలకు త్వరలోనే ఇవ్వనుంది. ఇందుకోసం రూ. 8 కోట్లు కేటాయించబడింది.

వేటకు వెళ్లే బోట్లకు లీటరు డీజిల్‌పై రూ. 9 సబ్సిడీ అందిస్తోంది. మెకనైజ్డ్ బోట్లకు నెలకు 3,000 లీటర్లు, మోటరైజ్డ్ బోట్లకు నెలకు 300 లీటర్ల మేర డీజిల్‌పై మద్దతు కల్పిస్తోంది. ఈ ఏడాది 23,062 బోట్లకు డీజిల్ సబ్సిడీ కోసం రూ. 50 కోట్లు కేటాయించింది. మెకనైజ్డ్ బోట్లపై వేటకు వెళ్లే మత్స్య సోదరుల రక్షణ కోసం 3 నెలల్లో 4,484 బోట్లలో టూ వే కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. సాగర్‌మాల పథకం కింద రూ. 97 కోట్లతో పులికాట్ సరస్సు ప్రాంతంలో చేపట్టే ప్రాజెక్టుతో అక్కడి 20 వేల మత్స్యకార కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

**వృద్ధి దిశగా మత్స్యఆధారిత మౌలిక సదుపాయాలు :** రాష్ట్రంలో రెండు దశల్లో రూ. 1,961 కోట్లతో కొత్తగా 9 ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తోంది. వీటికి తోడు రూ. 199 కోట్లతో 7 ఫిష్ ల్యాండింగ్ సెంటర్లను సిద్ధం చేస్తోంది. బాపట్ల జిల్లా నిజాంపట్నంలో రూ. 88 కోట్లతో ఆక్వాపార్క్‌ను ఏర్పాటు చేయనుంది. అలాగే ఆక్వాకల్చర్‌కు అవసరమైన విద్యుత్‌ను యూనిట్‌కు రూ. 1.50 చొప్పున సరఫరా చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 68,134 సర్వీస్ కనెక్షన్లకు ఇప్పటికే రూ. 1,187 కోట్ల వ్యయం జరిగింది.

**మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే పలు హామీలను నెరవేర్చింది. పింఛన్లను రూ. 3,000 నుంచి రూ. 4,000కు పెంచడమే కాకుండా, దేశంలో అత్యధిక మందికి పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది. ప్రస్తుతం ప్రతినెలా 64 లక్షల మందికి పైగా పెన్షన్లు అందించడానికి నెలకు సుమారు రూ. 2,700 కోట్లు ఖర్చు అవుతోంది. భర్త మరణించిన వెంటనే భార్యకు పెన్షన్ అందించే విధానం అమలవుతోంది. దాదాపు 90 వేల మంది కొత్తగా పెన్షన్ పొందేందుకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది.

దీపం-2 కింద కోటి మంది మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించబడుతున్నాయి. ఉచిత ఇసుక సరఫరా ద్వారా పేదలకు ఉపశమనంతో పాటు నిర్మాణ రంగానికి ఊతమిస్తోంది. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసే వ్యవస్థ అమలవుతోంది. ఉపాధ్యాయ నియామకాలకు %ఙూజ% నోటిఫికేషన్ విడుదల చేసి 16,347 పోస్టుల భర్తీ చేపట్టింది. డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలను రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచింది.

అర్చకులకు గౌరవ వేతనాన్ని రూ. 10,000 నుంచి రూ. 15,000కు, పాస్టర్లకు రూ. 5,000 చొప్పున ఇవ్వనుంది. దూపదీప నైవేద్యం కింద ఆలయాలకు ఆర్థిక సాయాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచింది. వేద విద్యార్థులకు నెలకు రూ. 3 వేల నిరుద్యోగ భృతి అందిస్తోంది. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణులకు గౌరవ వేతనాన్ని రూ. 20,000 నుంచి రూ. 25,000కు పెంచింది. వారిని దేవాలయ బోర్డుల్లో సభ్యులుగా చేర్చినందుకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

మౌజన్‌లకు రూ. 5 వేలు, ఇమామ్‌లకు రూ. 10 వేలు గౌరవ వేతనంగా కేటాయించి, కొత్త వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా అన్న క్యాంటీన్లను ప్రారంభించింది. చెత్త పన్నును రద్దు చేసి, చేనేత రంగానికి జీఎస్టీ మినహాయింపు కల్పించింది. గీతకార్మికులకు 10 శాతం మద్యం షాపుల కేటాయింపుతో అండగా నిలిచింది. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల ఆరోగ్య బీమా అందిస్తోంది. వాట్సప్ ద్వారా 250కి పైగా సేవలు అందుబాటులోకి తెచ్చింది. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు అదనంగా రూ. 20 వేల సబ్సిడీతో సోలార్ రూఫ్‌టాప్ పథకం అందిస్తోంది. త్వరలో ఆదరణ-3, తల్లికి వందనం, అన్నదాత వంటి పథకాలను ప్రారంభించనుంది. సంక్షేమం, అభివృద్ధి - రెండూ సమన్వయంతో నడిపిస్తున్న చంద్రబాబు పాలన ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తోంది.

## పాకిస్తాన్‌లో ఆంధ్రులు స్వదేశానికి
# వచ్చేందుకు సహకరిస్తాం

**విజయనగరం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఎవరైనా పాకిస్తాన్‌లో ఉన్నవారు స్వదేశానికి రావడానికి అడ్డంకులు ఉన్నట్లయితే ఎన్నారై విభాగం ద్వారా పరిష్కరిస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న ఆంధ్రులు స్వదేశానికి తిరిగి వస్తే వారి నైపుణ్యతను అనుసరించి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. విజయనగరం జిల్లాలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ… నవంబర్ నుంచి స్పాంజ్ పెన్షన్లు ఇస్తున్నామని.. భర్త చనిపోయిన మొదటి నెలలోనే పెన్షన్ ఇస్తున్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 30 వేలమంది వితంతువులకు పెన్షన్ కొత్తగా ఇవ్వడం జరిగిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న మరో 90 వేల మందికి కూడా వచ్చే నెల ఒకటో తేదీన పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 35 కోట్లు అదనపు భారం పడనుందని చెప్పారు. డెత్ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు తీసుకుని ఫించన్ మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులు అందరూ ఈ నెల 30వ తేదీకి ధ్రువపత్రాలు అందజేయాలని సూచించారు. ఏపీవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు నెలకొల్పాలని ఆలోచన చేసి ఆ దిశగా ఆచరణ చేస్తున్నామని అన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన నెల్లూరులో ఒక పార్కును ప్రారంభించి అక్కడి నుంచే వర్చువల్‌గా మరొక 50 పార్కులను ప్రారంభిస్తామని తెలిపారు. రెండేళ్లలో 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు.

# చంద్రబాబు బ్రాండ్‌తో ఉక్కు రంగంలో పెట్టుబడులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మంత్రి టి.జి భరత్ పేర్కొన్నారు.

ఎగ్జిబిషన్‌లో భాగంగా రాష్ట్ర మంత్రి టి.జి భరత్ అధ్యక్షతన సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ - అపార అవకాశాలు పేరుతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర భారీ పరిశ్రమలు & ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సంజయ్ రాయ్, ఏపీ పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్, ఈవై మాడరేటర్ వినాయక్ విపుల్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కంపెనీల ప్రతినిధులతో మంత్రి టి.జి భరత్ ముఖాముఖిగా మాట్లాడారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అపార అవకాశాలపై వారితో సుదీర్ఘంగా చర్చించారు. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు దూరదృష్టితో హైదరాబాద్ ఇప్పుడు మహానగరంగా అభివృద్ధి చెందిన విషయాన్ని పెట్టుబడిదారులతో పంచుకున్నారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కంకణం కట్టుకున్నారని పేర్కొన్నారు. కేవలం సీబీఎన్ బ్రాండ్‌తోనే ఏపీకి




పెట్టుబడిదారులు తరలివస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లోనే ఎనిమిదిన్నర లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని వివరించారు.

విజన్ 2029, స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలు పెట్టుకొని సీఎం చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అయ్యేందుకు పెట్టుబడిదారులు ముందుకు రావాలని కోరారు. అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలంలో రెండు దశల్లో రూ. 1,47,162 కోట్ల వ్యయంతో ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా మేనేజ్‌మెంట్ సంవత్సరానికి మొత్తం 17.8 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తుందని వివరించారు. కాన్ఫరెన్స్ అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ దేశ, విదేశీ కంపెనీల ప్రతినిధులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నట్లు తెలిపారు. పెట్టుబడిదారుల ప్రశ్నలన్నింటికీ తాము సమాధానమిచ్చి వారి సందేహాలన్నీ నివృత్తి చేసినట్లు పేర్కొన్నారు. వీరితో నిరంతరం మాట్లాడుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తామని చెప్పారు.

## ఉగ్రవాదంపై పోరులో
# కేంద్రానికి అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)



పహల్గామ్ బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తామని తెలిపారు. భారతదేశ భద్రతను కాపాడే విషయంలో మోదీ నాయకత్వానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

**రాజధాని అభివృద్ధి పనులు వివరించిన సీఎం :** మే 2న చేపట్టే రాజధాని పనుల పున:ప్రారంభానికి ప్రధాని నరేంద్రమోదీని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. అమరావతిలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానికి వివరించారు. దీనిపై స్పందించిన ప్రధాని, రాజధాని నిర్మాణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని…, ఇందుకోసం మియావాకి విధానాన్ని అమలు చేయాలని సూచించారు. పనులు పున:ప్రారంభించే కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రధానమంత్రి అంగీకారం తెలిపారు. మరోవైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పురోగతిని, ఆర్ఐఎన్ఎల్ గురించి ప్రధానికి సీఎం వివరించారు. ఎస్సీ వర్గీకరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్‌టీపీసీ, ఆర్సెలర్ మిటల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్‌కు మద్దతు, అలాగే బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు విషయంలోనూ ప్రధానికి ధన్యవాదాలు చెప్పారు. ఆరామ్‌కో భాగస్వామ్యాన్ని ఖరారు చేయడంతో అదనపు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలం కూడా సందర్శించాలని నరేంద్రమోదీని చంద్రబాబు కోరారు.

## రైతుల అవసరాలే ప్రభుత్వానికి
# ప్రథమ ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

ఇంజినీరింగ్ చీఫ్ ఎం. వెంకటేశ్వరరావు, వివిధ ప్రాజెక్టుల సీఎఇలు, ఎస్ఈలు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చంద్రబాబు తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా చెరువుల్లోని పూడికను రైతులకు ఒక్క క్యూబిక్ మీటరుకు రూ. 1 ధరకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది చెరువుల శుద్ధికి తోడుగా, రైతుల పొలాలకు సారవంతమైన మట్టిని అందజేస్తుందని మంత్రి వివరించారు.

శాఖలో గత ఆరు సంవత్సరాలుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న 466 మందికి ఈసారి పదోన్నతులు కల్పించడం ద్వారా ఉద్యోగులకు న్యాయం జరిగిందన్నారు. ఇదే సమయంలో గత ప్రభుత్వం లష్కర్లకు ఎగ్గొట్టిన ఏడాది జీతం బకాయిల చెల్లింపుకు రూ. 9.57 కోట్లు విడుదల చేయడం ముఖ్యమంత్రి కృషికి నిదర్శనమన్నారు.

పెండింగ్‌లో ఉన్న ప్రాధాన్యతా ప్రాజెక్టులు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. రైతుల అవసరాలే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని హామీ ఇచ్చారు.

# మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా ఐదేళ్ల గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో మైనారిటీలను చిన్నచూపు చూసిందని విమర్శించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఇచ్చిన హామీల మేరకు మైనారిటీల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా కార్యాచరణతో కూడిన చర్యలను చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినామని, మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప, వారి సంక్షేమం కోసం పైసా విదిల్చలేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లో రూ. 169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇన్దుకు దాదాపు సమానంగా రూ. 173.02 కోర్టు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ. 342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ మరియు ఉపాధి కోసం అదనంగా మరో రూ. 24 కోట్లు



మంజూరు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారంతా ఆర్థిక అభివృద్ధి సాధన కోసం ఉపాధి రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

**ఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోండి - మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ :**

మైనారిటీల స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణ సౌకర్యాన్ని పొందేందుకు ఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ను ఉపయోగించుకొని ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. ఓబి ఎంఎంఎస్ వెబ్ సైట్ మే 25 వరకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. మండల స్థాయి, పురపాలక స్థాయి స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీలు ఎంపిక చేసిన తర్వాత సదరు బ్యాంకుల్లో లబ్ధిదారుడికి రెండు బ్యాంక్ ఖాతాలు, నాన్ ఆపరేటివ్ ఎస్ బి అకౌంటు, జీరో బ్యాలెన్స్ లోన్ అకౌంట్ తెరువపడతాయని అన్నారు. జిల్లాల వారీగా ఆయా జిల్లాల కలెక్టర్లు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన అనంతరం రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్లు రుణాలు విడుదల చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రుణాలకు సంబంధించి ఎప్పటికప్పుడు యూనిట్లు గ్రౌండింగ్ అయ్యాక వాటికి జియో ట్యాగింగ్ కూడా చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఏ ఒక్కరికి రుణం మంజూరు చేయలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే 20,833 మందికి స్వయం ఉపాధి రుణాలు ఇస్తున్నామని, అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ముస్తాక్ అహ్మద్ కోరారు.

# త్వరితగతిన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టుల పనులు

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ సమస్యలను త్వరితగతిలో పరిష్కరించుకుని, ఆయా ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడానికి ఒక నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని అధికారులను రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

శుక్రవారం సచివాలయంలోని శాఖ కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధ్యక్షతన జాతీయ రహదారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో రెండవ టాస్క్ ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. గతంలో డిసెంబర్‌లో నిర్వహించిన మొదటి టాస్క్ ఫోర్స్ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**జాతీయ రహదారులపై సమీక్ష :** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భూసేకరణ, అటవీ అనుమతులు వంటి పెండింగ్ సమస్యలను పరిష్కరించి నిర్ణీత కాల వ్యవధిలో ప్రాజెక్టులను పూర్తి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చెల్లింపుల విధానంలో మార్పులు చేయడం జరిగిందని, భూసేకరణలో ఉపయోగించే మెటీరియల్‌కి సంబంధించిన రాయల్టీపై కూడా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులకు అవసరమైన ప్రత్యేక క్వారీల ఇస్తే మేలు జరిగిందని అధికారుల అభిప్రాయం.



ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న జాతీయ రహదారుల ప్రాజెక్టులలో మొత్తం 579 కిలోమీటర్లకు భూసేకరణ అవసరం ఉండగా, అందులో 237 కిలోమీటర్ల భూసేకరణ పూర్తయినట్లు తెలిపారు. మిగతా భాగాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, అటవీ అనుమతుల విషయంలో సంబంధిత శాఖలు త్వరగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి సూచించారు. ముఖ్యకార్యదర్శి స్థాయిలో వారానికి ఒకసారి సమీక్షలు జరిపి వచ్చే మూడు నెలల్లో అన్ని సమస్యలకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని మంత్రి ఆదేశించారు.

ఈ సమావేశంలో రహదారుల శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అదనపు ముఖ్య ఇంజినీర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి, అటవీ శాఖ అధికారి రాహుల్ పాండ్, రహదారుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

**రైల్వే ప్రాజెక్టులపై సమీక్ష :** 2026 డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులన్నింటిని పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికార యంత్రాంగం ముందుకెళ్లాలని మంత్రి ఆదేశించారు. ఓర్వకల్లు, కృష్ణపట్నం పారిశ్రామిక పట్టణాలకు రైల్వే లైన్ల అనుసంధానాన్ని కల్పించాలని, బేతంచెర్లలో రైల్వే సబ్ వే నిర్మాణాన్ని ప్రారంభించాలని మంత్రి సూచించారు. నడికూడి - శ్రీకాళహస్తి, కోటిపల్లి - నర్సాపురం, అమరావతి - ఎర్రుబాలెం రూట్లకు సంబంధించిన భూసేకరణను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.

రైల్వే వంతెనల పనుల కోసం అవసరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని, మునిసిపల్, పంచాయితీరాజ్, విద్యుత్ శాఖల అధికారులను సమన్వయానికి కమిటీ సభ్యులుగా నియమించాలని నిర్ణయించారు. కోరాపుట్ - కొత్త వలస మార్గానికి అటవీ అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అమృత్ భారత్ పథకంలో మంజూరైన స్టేషన్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించారు.

ఈ సమీక్షలో రైల్వే శాఖ ఉన్నతాధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

**పోర్టుల అనుసంధానంపై సమీక్ష :** రాష్ట్రంలో మారిటైమ్ బోర్డు ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టులకు అనుసంధాన రహదారులను జాతీయ రహదారులతో కలపాలని, రైల్వే సైడింగ్ పనులను ప్రారంభించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

గ్రీన్ ఫీల్డ్ పోర్టులకు సంబంధించి రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల అనుసంధానానికి తలెత్తిన సమస్యలను త్వరగా పరిష్కరించి నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. సైడింగ్స్‌కు సంబంధించిన ఇంజినీరింగ్ పథకాలకు అనుమతులు వెంటనే మంజూరు చేయాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో పెట్టుబడులు మరియు మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి యువరాజ్, మారిటైమ్ బోర్డు సీఈవోలు ప్రవీణ్ ఆదిత్య, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

# పిఠాపురం అభివృద్ధికి శంకుస్థాపనల పర్వం



(మొదటి పేజీ తరువాయి)

ఇది పిఠాపురం ప్రజల చిరకాల కోరిక అని గుర్తు చేశారు.

**యూపీఎస్సీ ర్యాంకర్, పదో తరగతి టాపర్‌కు అభినందనలు :** యూపీఎస్సీ పరీక్షలో 94వ ర్యాంకు సాధించిన చెక్కా స్నేహిత్, పదో తరగతిలో 600కి 600 మార్కులు సాధించిన నేహాంజనిని కలిసి అభినందించారు. పద్మశాలి సంక్షేమ సంఘం నిర్మిస్తున్న కళ్యాణ మండపం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో శాసన మండలి విప్ పిడుగు హరిప్రసాద్, ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, కర్రి పద్మశ్రీ, చైర్మన్‌లుగా ఉన్న తోట సుధీర్, చిల్లపల్లి శ్రీనివాస్, తుమ్మల బాబు, నియోజకవర్గ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు పెండెం దొరబాబు, ఎస్‌విఎస్‌ఎన్ వర్మ, బీజేపీ ఇంఛార్జ్ కృష్ణంరాజు, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ఎస్పీ బిందు మాధవ్ పాల్గొన్నారు.

## ఇస్రో మాజీ చైర్మన్
# కస్తూరి రంగన్ కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

'ముసాయిదా కమిటీ'కి కస్తూరి రంగన్ అధ్యక్షుడిగా వ్యవహరించారు.

**జీవిత విశేషాలు :** కస్తూరి రంగన్ 1940 అక్టోబర్ 24న కేరళలోని ఎర్నాకులంలో సీఎం కృష్ణస్వామి, విశాలాక్షి దంపతులకు జన్మించారు. ఈయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. రంగన్ తండ్రి తరపు పూర్వీకులు తమిళనాడు నుంచి వలస వచ్చి త్రిస్సూర్ జిల్లాలోని చాలకుడిలో స్థిరపడ్డారు. ఇక కస్తూరి రంగన్ తల్లి పాలక్కడ్ అయ్యర్ కుటుంబానికి చెందినవారు. 2000 సంవత్సరంలో కస్తూరి రంగన్‌కు భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పరస్కారాన్ని ప్రధానం చేసింది.

ఖగోళ భౌతిక శాస్త్రవేత్తగా కస్తూరి రంగన్ హై ఎనర్జీ ఎక్స్-రే, గామా రే ఆస్ట్రోనమీ, ఆప్టికల్ ఆస్ట్రోనమీపై పలు పరిశోధనలు చేశారు. ముఖ్యంగా కాస్మిక్ ఎక్స్-రే మూలాలు, సెలస్టియెల్ గామా-రే, లోవర్ అట్మాస్పియర్‌లో కాస్మిక్ ఎక్స్-కిరణాల ప్రభావంపై అధ్యయనం చేశారు.

కస్తూరిరంగన్ పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ అభివృద్ధిలోనూ కీలకపాత్ర పోషించారు. ఆయన చేసిన సేవలకుగాను పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ పురస్కారాలు ఆయనను వరించాయి.

# ఇస్రో మాజీ చైర్మన్ మృతికి సంతాపం

**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్) :** ఇస్రో మాజీ చైర్మన్ కె.కస్తూరిరంగన్ (84) మృతి పట్ల రాష్ట్ర ఐటీ, విద్యా శాఖలో మంత్రి నారా లోకేష్ శుక్రవారం ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. ఈ వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందనీ పేర్కొన్నారు. భారత అంతరిక్ష పరిశోధనా రంగంలో విశేష సేవలు అందించిన కస్తూరి రంగన్ మృతి దేశానికి తీరనిలోటు అని అభిప్రాయపడ్డారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్?గా ఉన్న కస్తూరిరంగన్... పీఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. 2020 జాతీయ విద్యావిధానం రూపకల్పన కమిటీ చైర్మన్?గా విశేష సేవలందించారని కొనియాడారు. 2003-09 మధ్య రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన కస్తూరిరంగన్ పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ వంటి ఎన్నో పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. కస్తూరి రంగన్ స్మృతికి ఘన నివాళులు అర్పిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# గుంటూరు ఈస్ట్ రోల్ మోడల్



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ఒక యజ్ఞంలా పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరులోని ఆరో వార్డు రైలు పేటలో రూ. 36 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంటూరు పట్టణం రోల్ మోడల్ గా మారుతోందని తెలిపారు. ఏ వీధికెళ్లినా అభివృద్ధి పనులు కనిపిస్తున్నాయని, ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని చెప్పారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలోనే 50 శాతానికిపైగా రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణాలు చేపట్టామని, మిగిలిన వాటినీ త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. స్థానిక నాయకులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని సూచించారు. గతంలో తూర్పు నియోజకవర్గంలో అడుగు పెట్టాలంటే ఎక్కడ సర్రున జారి కింద పడతామోననే భయం ఉండేదని చెప్పారు. మురుగు రోడ్లపై ప్రవహించేదని, రోడ్లు గుంతలుగా మారి అధ్వానంగా ఉండేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో %ుూ×ఱజ% చైర్మన్ దేగల ప్రభాకర్, ఇన్చార్జి మేయర్ సజీల, కార్పొరేటర్ పోతుల సమత, డివిజన్ అధ్యక్షులు, జీజ, పోతురాజు చంద్ర, బాజీ మాస్టర్, గంట కిరణ్, ఫిరోజ్, సుభాని, వంగర ఏడుకొండలు, మస్తాన్ రెడ్డి, ఏసమ్మ, బాబు,వలి, పార్థసారథి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ఆలయాన్ని దర్శించిన ఐఏఎస్

**శ్రీశైలం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** పవిత్ర క్షేత్రంగా పేరుగాంచిన శ్రీశైలం దేవస్థానాన్ని శుక్రవారం ప్రముఖ అధికారులు దర్శించుకున్నారు. రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారి, ఇండస్ట్రీస్ శాఖకు చెందిన ఐఎస్ఐసీఓ సంస్థ సీఎండీ అరుషి ఎ మాలిక్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి కుటుంబ సభ్యురాలు అద్రిజ మంజరి సింగ్ గారు స్వామివారి దర్శనార్థం ఆలయానికి వచ్చారు.

ఈ సందర్భంగా వారు శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఆలయ అర్చకులు ఆశీర్వాదం అందించారు. అనంతరం దేవస్థానం అధికారులు వారికి ఆలయ చరిత్రను వివరించి, స్వామివారి ప్రసాదంతో పాటు దేవస్థాన స్మరణికను బహూకరించారు.

అద్రిజ మంజరి సింగ్ మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్ర దర్శనం ఓ అపూర్వానుభూతిగా అభివర్ణించారు. ఇదే సందర్భంలో అరుషి మాలిక్ ఆలయ పరిసర ప్రాంతాల అభివృద్ధిపై సూచనలు చేసినట్టు సమాచారం. ఆలయానికి మరింత పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దాల్సిన అవసరాన్ని ఆమె వాఖ్యానించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఈవో మరియు ఇతర అధికారులు వారికి సదరంగా స్వాగతం పలికారు.

# పురపాలక సంఘానికి 10కోట్లు నిధులు మంజూరు

- పలుఅభివృద్ధిపనులకు లైన్ క్లియర్
- మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి25,(జర్నలిస్ట్ ఫైల్)** రాష్ట్ర ప్రభుత్వం నుండి 10 కోట్ల రూపాయల మేర పురపాలక సంఘానికి నిధులు సమీకరించామని పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం మంత్రి నాదెండ్ల మనోహర్ పట్టణ అభివృద్ధి పై, పురపాలక సంఘ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులతో సమీక్షించారు. ప్రధానంగా రక్షిత మంచినీరు, తడి చెత్త పొడి చెత్త సేకరణ, పట్టణంలోని ప్రధాన మురుగు కాల్వలు, పంట కాలువల ప్రక్షాళన, చెంచుపేటలో స్మశాన వాటిక ఏర్పాటు అంశం, ఇలా పలు అంశాలపై మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు నారాయణ ద్వారా, 10 కోట్ల రూపాయల నిధులను తెనాలి పురపాలక సంఘానికి సమీకరించామన్నారు. పట్టణంలో ఇబ్బందిగా మారిన వీధి కుక్కల సమస్య పరిష్కరించేందుకు, ఓ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. తడి చెత్త పొడి చెత్త సేకరణ మరింత మెరుగుదలకు, నాలుగు కోట్ల రూపాయలతో వాహనాలు కూడా కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వేసవిలో మంచినీటి సమస్య తలెత్తకుండా, ప్రధాన ప్లాంట్ లో, ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించనున్నట్లు తెలిపారు. మే నెలలో చేపట్టే కార్యక్రమాల్లో ప్రధానంగా మొదటి వారంలో, మెప్మా విభాగం, కార్యకలాపాలను పూర్తిగా, కొత్తపేటలోని మహిళా మండలి బిల్డింగ్ లోకి మార్చడం జరుగుతుందన్నారు. పట్టణంలోని ప్రధాన మురుగు కాలువలు పంట కాలువలు ప్రక్షాళన చేసే కార్యక్రమాన్ని, పూర్తిస్థాయిలో చేపడతామన్నారు. మే 17న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని, పట్టణంలో భారీ ఎత్తున నిర్వహించనునట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు, పట్టణ ప్రాంతంలో, స్మశాన వాటికల, అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పురపాలక సంఘ భవనాన్ని సరికొత్తగా నిర్మించే అంశాన్ని కూడా పట్టాలెక్కిస్తున్నట్లు తెలిపారు. జూన్ 1 నాటికి పురపాలక సంఘ కార్యాలయాన్ని, కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ లోకి పూర్తిగా మార్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్, సూచనల మేరకు, నూతన పురపాలక సంఘ భవనాన్ని అధునాతన పద్ధతిలో రూపొందిస్తామన్నారు. విజయవాడ గుంటూరు నగరాలకు, ధీటుగా, తెనాలి పట్టణ అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, మున్సిపల్ కమిషనర్ బి శేషన్న. రెవిన్యూ, హెల్త్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బీసీ యువత ఉన్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)



సవిత మాట్లాడారు. స్టడీ మెటీరియల్ సరఫరా, అధ్యాపకుల బోధన, క్లాస్ ల నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. భోజన సదుపాయం, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపైనా ఆరా తీశారు. బోధనతో పాటు కార్పొరేట్ శిక్షణా కేంద్రాలకు ధీటుగా డిజిటల్ లైబ్రరీ, ఇతర సౌకర్యాలు కల్పించారని అభ్యర్థులు ఆనందం వ్యక్తంచేశారు.

**మీరంతా ఏం చేస్తున్నారు...? :** వంటి గది, విశ్రాంతి గదులు అపరిశుభ్రంగా ఉండడంపై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. రాత్రి భోజనం కోసం టామాటా, ఇతర కూరగాయాలు ఉదయమే కోసి సిద్ధం చేయడమే కాకుండా వాటిపై ఈగలు వాలుతుండంపైనా, ఆ పక్కనే వాడుక నీరు ఉండడంపైనా మంత్రి అసహనం వ్యక్తంచేశారు. పక్వానికి రాని అరటి పండ్లను చూసి అక్కడే ఉన్న బీసీ వెల్ఫేర్ అధికారులపై మంత్రి మండిపడ్డారు. పక్వానికి రాని అరటి పండ్లను అభ్యర్థులకు ఇవ్వడాన్ని తప్పుబట్టారు. ఇటువంటి అరటిపండ్లు మీరు తింటారా... మీ పిల్లలతోనైనా తినిపిస్తారా..? అని నిలదీశారు. అన్ని గదులనూ శుభ్రం చేయకపోవడంపైనా మంత్రి ఆగ్రహం వ్యక్తంచేస్తూ... మీరంతా ఇక్కడ ఉండి ఏం చేస్తున్నారని..? నిలదీశారు. ఎప్పటికప్పుడు గదులు, బాత్ రూమ్ లు శుభ్రం చేయించాలని ఆదేశించారు. ప్రభుత్వం రూపొదించిన చార్ట్ ప్రకారం మెనూ అమలు చేయాలని, రుచికరమైన, ఎప్పటికప్పుడు తయారు చేసిన ఆహారం అందించాలని స్పష్టంచేశారు. ఎంతో ఉన్నత ఆశయంతో సీఎం చంద్రబాబునాయుడు బీసీ అభ్యర్థులకు సివిల్ సర్వీసెస్ శిక్షణ అందజేస్తున్నారని, ఇటువంటి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదని అన్నారు.

**అత్యుత్తమ ఫలితాలు సాధించాలి... :** అనంతరం సివిల్ సర్వీసెస్ కోచింగ్ అభ్యర్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అభ్యర్థులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీసీ యువత ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నది సీఎం చంద్రబాబునాయుడు ఆశయమన్నారు. దీనిలో భాగంగా సివిల్ సర్వీసెస్, డీఎస్సీ వంటి పోటీ పరీక్షలకు బీసీ స్టడీ సర్కిల్ ద్వారా కార్పొరేట్ కు ధీటుగా ఉచిత శిక్షణ అందజేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు లక్ష్య సాధనలో భాగంగా రాబోయే సివిల్ సర్వీసెస్ రాత పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. ప్రస్తుత బ్యాచ్ ఉత్తమ ఫలితాల సాధిస్తే, భవిష్యత్తులో మరింత ఎక్కువ మంది బీసీ యువకులకు శిక్షణ అందివ్వడానికి ఉత్సాహమిచ్చినట్లు అవుతుందున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులైన ప్రభుత్వ వైద్యులపై చర్యలకు ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా దేవి ఆసుపత్రికి రాకుండా హాజరు రిజిస్టర్లో సంతకాలు చేస్తున్నారంటూ ఒక వ్యక్తి చేసిన ఫిర్యాదును డిఎస్‌హెచ్ ఉన్నతాధికారులు పరిశీలించారు. గతేడాది జనవరి-మార్చి కాలంలో పలు విడతల్లో 22 రోజులు డాక్టర్ ఇందిరా దేవి ఆసుపత్రికి రాలేదని నిర్ధారణయ్యింది. ఆయా రోజుల్లో ఆవిడ హాజరు రిజిస్టర్లో సంతకాలు చేశారు. దీంతో పాటు ముఖ ఆధారిత హాజరు విధానం(ఎఫ్ ఆర్ యస్) ద్వారా కూడా హాజరు నమోదు చేశారు. కానీ, ఎఫ్ ఆర్‌యస్ సాంకేతికత ద్వారా ఆయా రోజుల్లో సూపరింటెండెంట్ ఒక రోజు మచిలీపట్నంలోనూ, 8 రోజులు తణుకులో, మరో 13 రోజులు విశాఖపట్నంలో ఉన్నట్లు నిర్ధారణయ్యింది. డాక్టర్ ఇందిరాదేవి ఇచ్చిన వివరణ అసమంజసంగా ఉండటంతో నియమాల ప్రకారం తగు చర్యల్ని చేపట్టేందుకు మంత్రి ఆదేశించారు. దీంతో పాటు... హాజరు పర్యవేక్షణలో అలసత్వం వహించిన అప్పటి కృష్ణా జిల్లా డిసిహెచ్‌యస్ మరియు ఈ ఫిర్యాదుపై నామమాత్రపు విచారణ జరిపిన అప్పటి కృష్ణా జిల్లా డిఎంహెచ్వో పై కూడా తగు చర్యల్ని చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

**దీర్ఘకాలిక అనధికార గైరు హాజరు :** ప్రస్తుతం ఎమ్మెగనూరు ఏరియా ఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ గా పనిచేస్తున్న డాక్టర్ సుధా అయ్యగారి ఫిబ్రవరి 2022 నుంచి ఏడాది పాటు తగు అనుమతులు తీసుకోకుండా విధులకు దూరంగా ఉన్నారు. దీనికి సంబంధించి హేతుబద్ధమైన కారణాలు చూపనందున తగు చర్యల్ని చేపట్టేందుకు మంత్రి విచారణకు ఆదేశించారు.

**లంచాలు తీసుకుని తప్పుడు వైకల్య ధృవ పత్రాల జారీ :** రూ. 10,000 నుంచి రూ. 25,000 వరకు లంచాలు తీసుకుని ఏలూరు ప్రభుత్వ సర్వజనాసుపత్రిలోని సంబంధిత వైద్యులు తప్పుడు వైకల్య ధృవ ప్రతాల్ని జారీ చేశారన్న ఫిర్యాదుపై ఎసిబి విచారణ జరిపి 5 ధృవ పత్రాల జారీ అక్రమమని నివేదిక ఇచ్చింది. దీని ఆధారంగా... సివిల్ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ ఎన్.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ టి.రామమోహన్‌రావు మరియు డాక్టర్ స్వర్ణ శ్రీనివాసులపై మేజర్ పెనాల్టీ విధించేందుకు తగు శాఖాపరమైన విచారణ చేపట్టాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు.

**నిర్లక్ష్యంతో నెల్లూరు మునిసిపాలిటీ ఆదాయానికి గండి :** నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్లో ఆరోగ్యాధికారిగా ఉంటున్న డాక్టర్ పి.వెంకటరమణయ్య కార్పొరేషన్ కు రావాల్సిన దాదాపు రూ. 12 కోట్ల ఆదాయం వసూలు విషయంలో నిర్లక్ష్యం వహించారని, ఇందుకు సంబంధించిన అధికారుల పనితీరును పర్యవేక్షించడంలో విఫలమయ్యారని ఎసిబి నివేదిక ఇచ్చింది. కార్పొరేషన్ ప్రజారోగ్య విభాగం పనితీరుపై...అవినీతి, అక్రమాలు, వ్యాపారుల్ని వేధించడం వంటి ఫిర్యాదులపై ఎసిబి విచారణ జరిపింది. నగరంలోని 44 ఆసుపత్రులు అనుమతులు లేకుండా పనిచేస్తున్నా ఆరోగ్యాధికారి పట్టించుకోలేదని, 27 పంక్షన్ హాళ్లను తనిఖీ చేయలేదని కూడా ఆరోపణలొచ్చాయి. వీటిపై ఎసిబి ఏప్రిల్ 2022 లో ఆకస్మిక తనిఖీ జరిపి విచారణ చేపట్టింది. డాక్టర్ వెంకటరమణయ్య ఆరోగ్య శాఖ అధికారి కనుక అతనిపై తగు క్రమశిక్షణా చర్యల్ని చేపట్టేందుకు ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ నగర పాలన మరియు పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖకు తమ ఆమోదాన్ని తెలిపారు.

# సిఐటీయూ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం



**గుంటూరు, నాగార్జున యూనివర్సిటీ ( జర్నలిస్ట్ ఫైల్ ) : :** మే డే సందర్భంగా ఉద్యోగ కార్మికుల క్రీడా సాంస్కృతి ఉత్సవాల ద్వారా వారోత్సవాలు జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సిఐటియు గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ను ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవి నాగేశ్వరరావు మాట్లాడుతూ సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా మేడేను క్రీడా సాంస్కృతి ఉత్సవాల ద్వారా వారోత్సవాలు నిర్వహించి అధిక సంఖ్యలో ఉద్యోగ కార్మికులను వీటిలో పాల్గొనేలా చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయంలో భాగంగా గుంటూరు జిల్లా కమిటీ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు తూట్లు పొడుస్తున్నాయని అన్నారు. నేడు కార్మిక వర్గం వారానికి 90 గంటల పని చేయాలని 72 పని చేయాలని రకరకాల కార్పొరేట్ శక్తులు విధానాలు వినిపిస్తున్నాయని దీనికి భిన్నంగా ఐయల్‌ఓ సైతం 36 గంటలు మాత్రమే పనిచేయాలని తీర్మానం ఉందని అన్నారు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పని గంటల్లో మార్పులు తెచ్చి కార్మికుల శ్రమను దోచుకునేందుకు ప్రయత్నిస్తుందని ఇది సరైన కాదన్నారు. ప్రభుత్వ సంస్థల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం లేదని ఆంధ్ర రాష్ట్రానికి తలమానికైనటువంటి విశాఖ ఉక్కు లాంటివి అమ్మేందుకు సిద్ధమవుతున్నారని దీనికి వ్యతిరేకంగా ప్రభుత్వంగా పరిరక్షణ కోసం సిఐటియు కృషి చేస్తుందన్నారు. 8 గంటల పనిలో ఎటువంటి మార్పులు లేకుండా ఉండేందుకు మే డే స్ఫూర్తితో మే 20న జరగనున్న జాతీయ సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్కీం వర్కర్లు, కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్, డైలీ వేజ్ ఇతర పేరులు ఏమైనాప్పటికీ అతి తక్కువ వేతనాలతో కార్మికుల శ్రమను ప్రభుత్వమే దోచుకోవటం జరుగుతుందన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కనీస వేతనం 26000 కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలన్నారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మిక వర్గం వివిధ రకాల డిమాండ్లు పరిష్కారం కోసం మే 20వ తారీకు సమ్మె నిర్వహించబోతున్నామని దీనికి ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మేడేను క్రీడా, సాంస్కృతిక ఉత్సవాల ద్వారా ఎనిమిది గంటల పని విధానంను, సమ్మె డిమాండ్లను ప్రచారం చేయడం కోసం మేడే వారోత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు నిర్వహిస్తుందన్నారు. క్రీడా నిర్వాహకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి లక్ష్మణరావు, దండా లక్ష్మీనారాయణ, సిఐటియు గుంటూరు నగర ప్రధాన కార్యదర్శి బి ముత్యాలరావు, యూనివర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే భాను ప్రసాద్, ఏ శివ ప్రసాద్, సిహెచ్ గోపాల్ కృష్ణ, ప్రసాద్, రమణ, ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ అధ్యక్షులు కె రూఫస్ తదితరులు పాల్గొన్నారు. మొదటి మ్యాచ్ గుంటూరు మిర్చి కింగ్స్ పై రాజు ఏఎన్యూ టీం విజయం సాధించింది. రెండవ మ్యాచ్ జిఎంసి వారియర్స్ వర్సెస్ సి ఆర్ డి సర్కిల్ ఎలక్ట్రిసిటీ మ్యాచ్ జరిగుతుంది.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపన



**తెనాలి (జర్నలిస్ట్ ఫైల్)** వర్షాకాలంలో పట్టణంలో రోడ్లపై నీరు నిలువకుండా, సైడ్ కాలువల నిర్మాణ విషయంలో నిర్దిష్టమైన ప్రాణాలికను అమలు చేస్తున్నామని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ శుక్రవారం సాయంత్రం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత 31 వ వార్డు చెంచుపేట,కోనేరు బజారు లో, 40 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం 39 లక్షల 20వేల రూపాయలతో, ప్రభుత్వవైద్యశాల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం, 40 లక్షల రూపాయలతో బుర్రిపాలెం రోడ్ లో రోడ్డు విస్తరణ పనులకు, 8వ వార్డు పరిధిలో, రైతు బజార్ ప్రక్కనే, గాంధీ ఇర్విన్ పార్క్ ఆవరణలు 32 లక్షల రూపాయలతో నిర్మించునున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు, ఇలా ఉండగా బుర్రిపాలెం రోడ్ లో రోడ్డు విస్తరణ కు, అడ్డుగా ఉన్న, పేద వర్గానికి చెందిన ఇంటికి తొలగించే విషయంలో, వారికి ఇంటి పట్టాను పంపిణీ చేశారు. గృహనిర్మాణం కూడా ప్రభుత్వం తరపున చేపడతామన్నారు.

ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బి శేషన్న, తహశీల్దార్ కేవీ గోపాలకృష్ణ,తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి పరిష్కారం



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే అవకాశం ప్రజాదర్బార్ ద్వారా కలిగిందని, ఇది తనకు దక్కిన అదృష్టంగా భావిస్తున్నమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి వారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి సమస్యకూ పరిష్కారం చూపించే విధంగా పని చేస్తున్నామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో కరెంటు బిల్లు ఎక్కువ వచ్చిందని, పెద్ద ఇల్లు ఉందని, ఇలా ఏవేవో కుంటిసాకులు చెప్పి పింఛన్లు, రేషన్ కార్డులకు ఎగనామం పెట్టారని తెలిపారు. దీంతో ప్రజాదర్బార్ లో ఎక్కువ శాతం పింఛన్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్ పెంచితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వెయ్యి రూపాయలు పెంచామని తెలిపారు. రాష్ట్రంలో అన్న క్యాంటీన్ల ద్వారా ఐదు రూపాయలకే కడుపు నిండా ఆహారం పెట్టే గొప్ప పథకానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. మూడు నెలల్లో మంచి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేందుకు సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టబోతున్నారని అన్నారు. ప్రజలు స్థానిక సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని, వీటిని ఎప్పటికప్పుడు నాయకులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీకి సమాధానం చెప్పాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీఐడీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, ఇన్చార్జి మేయర్ సజీలా, కార్పొరేటర్ పోతురాజు సమత, డివిజన్ అధ్యక్షులు జీజ, కొత్తూరు వెంకట్, ఆళ్ల నాని, రాంబాబు, పద్మావతి,బాజీ మాస్టర్, పోతురాజు చంద్ర, కొనకళ్ళ సత్యం, వేదాంతం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తాం




**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** తుపాకుల మోతలతో భారతావనిని భయపెట్టలేరని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. జమ్మూ కాశ్మీర్లో ఉగ్రవాద దాడిని నిరసిస్తూ ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి హిమనీ సెంటర్ వరకు కొవ్వొత్తులతో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తెలుగుదేశం పార్టీ నాయకులు పెమ్మసాని రవి, కోవెలమూడి నాని, మేయర్ సజీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ వంటి పర్యాటక ప్రాంతంలో ఉగ్రవాదులు మారణకాండను ప్రపంచం మొత్తం ఖండిస్తోందని తెలిపారు. ఇది కేవలం పిరికిపంద చర్య అని ఆయన దుయ్యబట్టారు. మతతత్వ ఉగ్రవాదాన్ని ఎన్నటికీ సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాద వ్యవస్థను సమూలంగా నిర్మూలించేందుకు భారతదేశం నడుము కట్టిందని, ఉగ్రవాదుల చర్యలకు దీటుగా బదులిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి శాంతి పరిడవిల్లి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూలపల్లి పాఠశాలలో చదివిన పూర్వపు విద్యార్థికి సన్మానం




కాశి నాయన ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : కాశినాయన మండలం నరసన్న పల్లె గ్రామానికి చెందిన కణగాని వెంకటరామయ్య,కణగాని గురమ్మల కు ఇద్దరు కుమార్తెలు.చిన్న కుమార్తె కణగాని స్వరూప బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో పోరుమామిళ్ల పట్టణంలో శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు 596 /600 మార్కులు సాధించి పోరుమామిల్ల పట్టణంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.అధిక మార్కులు సాధించిన సందర్భంగా మూలపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవి చంద్రశేఖర్ ఆచారి అభినందించారు.స్వరూప పూర్వ ప్రాథమిక విద్యను మూలపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యాభ్యాసాన్ని అభ్యసించింది. తమ పాఠశాలలో విద్యను అభ్యసించిన స్వరూపాను మూలపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయుడైన జీ.వి .చంద్రశేఖర ఆచారి వారి తల్లిదండ్రులను పాఠశాలకు స్వాగతించి, అధిక మార్కులు సాధించినందుకు కేక్ కట్ చేసి వారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి,బహుమతిని అందజేశారు. ఇంతటి ప్రతిభ కలిగిన కణగాని స్వరూప భవిష్యత్తులో విద్య పరంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఈ సందర్భంగా మూలపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నరసన్న పల్లె ,మూలపల్లె గ్రామ ప్రజలు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణులకు మెరుగైన వైద్య సేవలు అందించండి

**- ఆసుపత్రిని అభివృద్ధి బాటలో నడిపించాలి**
**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**




లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : గ్రామీణులకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రోడ్డు రవాణా,యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు .గురు వారం లక్కిరెడ్డిపల్లి లోని కమ్యూనిటీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా కమిటీ సభ్యులతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాల అందరూ సహకరించాలన్నారు.కడప, రాయచోటి,లక్కిరెడ్డిపల్లి ప్రభు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.అభివృద్ధి కమిటీ లో కలెక్టర్, స్థానిక ఎంపీడీవో మరికొందరు కమిటీ సభ్యులుగా ఉంటారని వీరికి అనుగుణంగా అందరు కలిసి ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేయాలన్నారు.రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో ఉన్న ఆసుపత్రిలో రాయచోటి అత్యంత వెనుకబడిన ప్రాంతము అని ఈ ఆసుపత్రిలో నిత్యం నిరుపేదలు వైద్యం పొందుతున్నారని ఆయన అన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే 21.5 కోట్ల రూపాయలతో 50 పడకల ఆసుపత్రులను వంద పడకల . వైద్యులు నిత్యం అందుబాటులో ఉండి నిరుపే దలకు వైద్యం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ సభ్యులు వెంకటరామరాజు,భాస్కర్ రెడ్డి ,రెడ్డమ్మ ఆసుపత్రి సూపర్నెంటెడ్ నీలోఫర్ బేగం, టిడిపి మండల యువజన నాయకుడు యనమల మదనమోహన్,ఎంపీడీవో ఉషారాణి,ఏఐసీసీ మాజీ చైర్మన్ ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి రెడ్డయ్య, షేక్ ఆరిఫ్. సిద్దక వెంకటరామిరెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి శంకరప్ప జయరాం, డాక్టర్లు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**మహోన్నత వ్యక్తిత్వంగల సారెడ్డి నారాయణమ్మ చిరస్మరణీయురాలు మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి.**





పులివెందుల అర్బన్ ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : మనసున్న మంచివ్యక్తిగా, పరోపకారిగా, ఆదర్శగృహిణిగా, స్వాతంత్ర సమరయోధుడి ధర్మపత్నిగా, పిల్లల్ని తీర్చిదిద్దిన ఉత్తమ ఇల్లాలిగా, బహుముఖ ప్రజ్ఞాశాలిగా అందరి మన్ననలు చూరగొన్న అగడూరు సారెడ్డి నారాయణమ్మ చిరస్మరణయురాలని, ఆమెచూపిన బాటలో పయనిస్తూ వారికుమారుడు రిటైర్డ్ లయోలా డిగ్రీ కళాశాల అధ్యాపకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దివ్యాంగులకు చేయూతనివ్వడం హర్షనీయమని, సేవాతత్పరతలో సారెడ్డి కుటుంబీకులు ఎప్పుడూ ముందుంటారని, ఆదేవుడు వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులను అందించాలని మానవతా సంస్థ చైర్మన్ డివి కొండారెడ్డి పేర్కొన్నారు. విశ్రాంత అధ్యాపకులు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాతృమూర్తి దివంగత సారెడ్డి నారాయణమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని, పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డు లోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో, వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మానవతా సంస్థ చైర్మన్ కొండారెడ్డి తదితరులు, నారాయణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి, ఆమెపవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి, ఘన నివాళి అర్పించారు. అనంతరం సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సమకూర్చిన నిత్యావసర సరుకులను 30 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడైన తనతండ్రి సారెడ్డి అశ్వర్థనారాయణరెడ్డి స్వాతంత్రోద్యమంలో జైలుశిక్ష అనుభవిస్తున్న కాలంలో, భర్తలేకపోయినా, అకుంఠిత ఆత్మవిశ్వాసంతో, అచంచలమైన దేశభక్తితో, తన తల్లి నారాయణమ్మ కష్టపడి పిల్లలను చదివించి విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నతస్థాయికి చేర్చి, జీవితమంతా కుటుంబానికి అంకితంచేసి, 98 సంవత్సరాల వయసులో గతఏడాది ఏప్రిల్ 24న మరణించిందని, ఆమె స్మారకార్థం ప్రతియేటా అనాథలకు, వికలాంగులకు సమాజసేవాకార్యక్రమాలు చేపడతామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య, సునీల్, మానవతాసంస్థ సభ్యులు బండి హరిచంద్రారెడ్డి, విశ్రాంతఅధ్యాపకులు రామసుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, భగవద్గీత ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు పుల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు బూసి రెడ్డి, వెంకటరామిరెడ్డి, సుబ్బారెడ్డి, పద్మావతి, అరుణమ్మ, టెలికం రిటైర్డ్ ఉద్యోగి అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాభారతంలో... సీతారాముల కళ్యాణం



వీరబల్లి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : వీరబల్లి మండలం మట్లి గ్రామపంచాయతీ పరిధిలోని మాండవ్య నది తీరాన వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో గత వారం రోజుల నుండి మహాభారత యజ్ఞం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం సీతారాముల కల్యాణోత్సవాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉదయం నుండి స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాన్ని తిలకించడానికి మండల నలుమూల నుండే కాక ఇతర ప్రాంతాల నుండి విశేషంగా ప్రజలు తరలి వచ్చారు. అంతేగాక మహాభారత యజ్ఞంలో భాగంగా హరికథ భాగవతారణి సీతామాలక్ష్మి చే పాండవ వనవాసం హరికథ కాలక్షేపం స్వామి వారి భక్తులకు ఎత్తగానో ఆకట్టుకుంది. రాత్రిపూట కళాకారుల చేత గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించడం జరిగింది. ఈ విధంగా ఎంతో ఘనంగా, అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యనిర్వాహకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ప్రతిభను కనబరిచిన విద్యార్థినీలు







వీరబల్లి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : మండల కేంద్రంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఆ పాఠశాలలో చదివిన యమునా 548 మార్కులు, సాధించి మొదటి స్థానంలో నిలవగా, అమృత 516 మార్కులతో రెండవ స్థానంలో నిలిచింది. అలాగే ద్రాక్షాయిని 500 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచింది ఈ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినిలు 36 మంది పరీక్ష వ్రాయగా 35 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ఎస్ఓ సాయి దివ్య తెలిపారు. ఎవరైనా పేద విద్యార్థులు పాఠశాలలో చేరేందుకు ముందుకు రావాలని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాలలో ఉత్తమ విద్యతోపాటు మంచి క్రమ శిక్షణ మంచి అలవాట్లతో విద్యను అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యను బోధించడం జరుగుతుందన్నారు.

## పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపందల చర్య

**క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలి. కడప అంబేద్కర్ సర్కిల్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన సిపిఎం నాయకులు.**




కడప ప్రతినిధి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్యని, ఇలాంటి క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ సర్కిల్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించిన సిపిఎం నాయకులు. గురువారం సాయంత్రం కడప అంబేద్కర్ సర్కిల్లో సిపిఎం నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాంలో నిన్న జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని, అత్యంత హేయమైన, క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని సిపిఎం కడప నగర కార్యదర్శి ఎ.రామమోహన్ తెలిపారు. హంతక ముఠాల తుపాకి గుండ్లకు బలైన వారికి ప్రగాఢ సంతాపాన్ని ,వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని ఆయన తెలిపారు .ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్ర దాడులు జరుగుతున్నాయని ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన తుపాకీ తూటాలు ఎక్కు పెట్టడం నీతిమాలిన చర్య అని ఆయన విరుచుకుబడ్డారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రమూఖలను తప్పకుండా తుదముట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం కల్లబొల్లి మాటలు, కాలక్షేపాన్ని వదిలేసి భారతీయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించామన్న మోడీ, అమిత్ షా ప్రచారం బూటకమని తేలిపోయిందన్నారు. ఇప్పటికైనా జమ్ము కాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. కిరాయి మూకల, హంతక ముఠాల తుపాకీ గుండ్లకు బలైన వారికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మనోహర్ కమిటీ సభ్యులు దస్తగిరిరెడ్డి, కే శ్రీనివాసుల రెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, శివకుమార్, కుమారస్వామి రెడ్డి, విజయ్, నరసింహ, గోవిందు, రవి, జార్జి, అజయ్ రాహుల్, ఉదయ్, శ్రీను, సురేంద్ర, సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూ పరిధిలో డిగ్రీ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలి

**ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్.**



కడప ప్రతినిధి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ఇయర్ ప్యాటర్న్ విద్యార్థులకు మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించాలని వై.వి.యూ రిజిస్ట్రార్ పద్మకి అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. గురువారం యోగి వేమన విశ్వవిద్యాలయం రిజిస్టర్ ఆచార్య పద్మను కలిసి ఉమ్మడి కడప జిల్లాలో యోగివేమన యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ ఇయర్ ప్యాటర్న్ విద్యార్థులు బ్యాక్ లాగ్ సబ్జెక్ట్స్ పెండింగ్లో ఉండటంతో పై చదువులు చదవలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా ఆలోచించి మంచి నిర్ణయం తీసుకొని డిగ్రీ ఇయర్ ప్యాటర్న్ విద్యార్థులు పెండింగ్లో ఉన్న సబ్జెక్ట్స్ పూర్తి చేసుకుని ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించే విధంగా యూనివర్సిటీ అధికారులు విద్యార్థుల భవిష్యత్ దృష్ట్యా మెగా సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.

## జమ్మూ కాశ్మీర్లో ఉగ్ర దాడులు అమానుషం



కడప ప్రతినిధి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడి అమానుషమని, ఈ సంఘటను జనసేన పార్టీగా తీవ్రంగా ఖండిస్తున్నామని ఇది పిరికిపందల చర్య అని జనసేన నాయకులు జీవీ రమణ తెలిపారు. పవన్ కళ్యాణ్ జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజులు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనిరసనల్లో భాగంగా గురువారం వైయస్సార్ పత్రికా కార్యాలయంలో ఉగ్ర దాడిలో చనిపోయిన వారికి సంతాప దినాలు భాగంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు జివి రమణ మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్చి చంపిన ఉగ్రవాదులను వేటాడి మట్టు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దేశంలో అశాంతిని సృష్టించాలని ఉద్దేశంతో అమాయక ప్రజల పైన,పర్యాటకులపై జరిపిన ఈ దాడి మానవత్వం పై జరిగిన దాడిగా భావించాల న్నారు. ఈ దారుణ ఘటన మనం ఊహించని విధంగా కుటుంబాల హృదయాలను కలిసి వేసిందన్నారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని దేశాన్ని గర్వపడేలా చేసి ప్రజాస్వామ్య శాంతి కోసం జనసేన పోరాడుత ుంద న్నారు. ఈ దేశాన్ని ప్రేమించే ప్రతి పౌరుడు యువకులు మేల్కొని ఈ ఉగ్ర శక్తులకు ఎదురుగా నిలవాలని జనసేన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయ కులు రవీంద్ర బాబు, బలిశెట్టి సాయి, గజ్జల సాయి, ఉంగ్ రాల విజయ్, ఆకుల గోపి, తోటా సుమన్, భరత్, ఉపే ంద్ర, బాలాజీ, వినయ్, తేజ,బాబు, లోహి, రాజా పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు



వీరబల్లి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : మండల కేంద్రంమైన వీరబల్లి ఎంపీడీవో కార్యాల యం నందు గురువారం పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరబల్లి మండల పరిషత్ ఎంపీడీఓ కార్యాలయం లో ఎంపీపీ అధ్యకతన గ్రామ సభ ఏర్పాటు చేయడమైనది. ఈ సభ నందు ఎంపీపీ రాజేంద్రనాధరెడ్డి మాట్లాడుతూ పారిశుధ్యమూ, నీటి సరఫరా, అంగన్వాడీ సెంటర్ నందు పోషకాహారం పంపిణీ గురించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో ఉపాధి హామీ ఈసీ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, మరియు డ్వాక్రా సభ్యులు, ఏపీఎం వెలుగు సిబ్బంది మరియు హౌస్ గ్ సిబ్బంది, మండల ఇంజనీరింగ్ అధికారి, ఎంపీడీఓ పరిపాలన అధికారి బసిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి, పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో బిందులత మండల సెకండ్



పులివెందుల ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : బుధవారం విడుదలైన పది తరగతి పరిక్షల ఫలితాల్లో స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఏ.బిందులత మండల సెకండ్ గా నిలిచింది. 579 మార్కులతో తన ప్రతిభను చూపించింది. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పోరేట్ విద్యా సంస్థలకు ధీటుగా మార్కులు సాధించడం పట్ల ప్రజలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఏ.బిందులత ఎస్సీ బాలికల వసతి గృహంలో ఉంటూ చదువుపై శ్రద్ధ కనబరచి ఈసారి పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిందని, తాలుకా స్థాయి హాస్టల్ విద్యార్థుల్లో టాప్ స్థానంలో నిలిచిందని ఎస్సీ బాలికల వసతి గృహం వార్డెన్ నాగేశ్వరమ్మ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని బిందులత ను అభినందించారు.

# 2.53 కోట్ల రూపాయలతో 46 కొత్త బోర్లు వేయించాం

**- గ్రామాలలో త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూస్తాం**
**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : మండలంలో 2.53 కోట్ల రూపాయలతో కొత్త బోర్లు వేయించి కుళాయిల ద్వారా త్రాగునీరు అందించామని ఈ వేసవిలో గ్రామాలలో ఎక్కడే గాని త్రాగునీరు సమస్య తలెత్తకుండా చూస్తామని రాష్ట్ర రోడ్డు రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలోని రాయలసీమ ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం తక్కువగా ఉన్న నియోజకవర్గాలు రాయచోటి, తంబళ్లపల్లి,పీలేరు నియోజకవర్గాలని ఈ ప్రాంతాలలో వర్షపాతం చాలా తక్కువగా ఉందని వర్షాలు సకాలంలో కురవక ఒక్కక్క బోరు 1200 అడుగులు వేసిన నీటి జాడ కనిపించలేదన్నారు.ప్రతి గ్రామంలో 3 నుంచి 4 బోర్లు వేశామని అందులో ఒక్క బోరు నీరు పడితే మూడు బోర్లు ఫెయిల్ అయితున్నాయి అన్నారు. వ్యవసాయం పక్కన పెడితే తాగునీరుతో 6 మండలాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అయినా ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి ప్రజలకు తాగునీరు సమస్య తీరుస్తామన్నారు. 86 వర్కులు డి ఎం ఎఫ్ గ్రాంట్ లో వర్కులు మంజూరు చేసి గ్రామీణ రోడ్లు సిసి రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. రాయచోటి నియోజకవర్గం లోని 6 మండలాలకు అందించేందుకు ఒక ప్రైవేటు ప్రాజెక్టు అందుబాటుకు తెస్తావని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చామని ఆ హామీని నెరవేరుస్తామన్నారు. వెస్టన్ రాయలసీమలోని చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి,పుంగనూరు పీలేరు, రాయచోటి ప్రాంతాలకు ఇంటింటికి కులాయిల ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2200 కోట్ల రూపాయలతో టెండర్ కి పిలిచామని నెలలోపు పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలోని 950 పల్లెలకు గాను 750 పల్లెలకు జల్ జీవన్ పథకం ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. ఉపాధి హామీ పథకంలో అక్రమాలు చోటు చేసుకుంటే సహించేది లేదన్నారు.అలాగే విద్యుత్ అధికారులు రైతులు దరఖాస్తులు చేసుకుంటే వారికి వెంటనే ట్రాన్స్ఫర్లు అమర్చాలన్నారు. లక్కిరెడ్డిపల్లె మండలంలో కొత్త సబ్ స్టేషన్ కు ప్రణాళిక తయారు చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చే 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పిల్లలకు కిట్ అందిస్తామన్నారు. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని వచ్చే విద్యా సంవత్సరం నుంచి నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి ,తాసిల్దార్ శ్రీనివాసులు,ఆర్డబ్ల్యూఎస్ డీ.ఈ దివ్య, ఎంఈఓలు చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య , ఆయా శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులకు 50% సబ్సిడీ

లింగాల ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : లింగాల మండల వ్యాప్తంగా వేసవిలో బోర్ల కింద వేరుశనగ మరియు మినుము సాగు చేసే రైతులకు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్- ఆయిల్ సీడ్స్ పథకం కింద 50% సబ్సిడీతో రేపటినుండి విత్తనాలకు రైతు సేవా కేంద్రంలో చేసుకోవాలని రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలు ఒక కేజీ పూర్తి మొత్తము 96 రూపాయలు, అనగా 30 కేజీల బస్తా పూర్తి ధర 2880 రూపాయలు కాగా అందులో 1440 రూపాయలు సబ్సిడీ పోను రైతు ఒక బస్తాకు 1440 కట్టవలసి ఉంటుంది.అలాగే మినుములు పూర్తి ధర ఒక కేజీకి 140 రూపాయలు కాగా అందులో సబ్సిడీ 70 రూపాయలు ఫోను రైతు ఒక కేజీకి ?70 కట్టవలసి ఉంటు ంది. కేజీల ప్యాకెట్ సబ్సిడీ పోను 280 రూపాయలురైతు కట్టవలసి ఉంటుంది. వేరుశనగ, మినుము పంటలు సాగుచేసే రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని సంబంధిత రైతు సేవా కేంద్రంలో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని తెలిపారు

# కెసిఆర్ సభకు జనం భారీగా రావొచ్చు

## స్మితాసబర్వాల్ ట్వీట్లో తప్పేమిలేదు

## దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**హైదరాబాద్**, ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : తాను ఏది మాట్లాడినా సరే.. అది సంచలనమే అవుతుందని చెప్పుకునే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈనెల 27న వరంగల్‌లో జరిగే కేసీఆర్ సభ సక్సెస్ అవుతుందనుకుంటున్నా..ఆయనను చూడటానికి జనం ఆశగా ఉన్నారంటూ దానం నాగేందర్ వ్యాఖ్యానించారు. "కేసీఆర్ సభకు జనం భారీగా రావొచ్చు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో సీనియర్ ఐఏఎస్ అధికారి, పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ ట్వీట్లో తప్పేం లేదు. ఆమె వాస్తవాన్నే ట్వీట్ చేశారు. ప్రభుత్వాన్ని ఉద్దేశించి ట్వీట్ చేసినట్టు లేదు. ఇదే విషయంలో సీఎస్ పై సుప్రీంకోర్టు సీరియస్ అయింది. భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సైతం పునరాలోచన చేస్తుంది." అంటూ ఆయన పేర్కొన్నారు.

గురువారం నగరంలోని నారాయణగూడ కమ్యూనిటీహాల్‌లో జలమండలి, ఇతర అధికారులు,సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో దానం నాగేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.కంచ గచ్చిబౌలి విషయంలో సీఎస్ శాంతికుమారిపై సుప్రీంకోర్టు సీరియస్ అవ్వడం బాదించిందని తెలిపారు. అమెకు మంచి అధికారిగా పేరు ఉందని, కోర్టు చివాట్లతో చెడ్డ పేరు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.కంచ గచ్చిబౌలి భూముల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేస్తుందని పేర్కొన్నారు.కాగా, కంచ గచ్చిబౌలి భూముల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ట్వీట్ చేస్తున్నారని స్మితా సబర్వాల్‌పై కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్న వేళ..దానం నాగేందర్ ఆమెకు మద్దతుగా నిలవడం గమనార్హం.

# నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు

## ఐఎఎస్, ఐపిఎస్‌ల బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్లు అంటూ ఆరోపణలు

## ప్రభుత్వం, సిబిఐ, ఇడి, ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు

**జర్నలిస్ట్ ఫైల్ ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,** ఏప్రిల్ 25 : మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయని మేహేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. పలువురు ఐఏఎస్, ఐపిఎస్ అధికా రులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటీషన్‌లో పేర్కొన్నారు.

ప్రతివాదులుగా ప్రభుత్వంతో పాటు పలువురు ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటీషన్‌పై హైకోర్టు గురు వారం విచారణ జరిపింది. భూదాన్ భూముల్లో అక్రమాలపై ప్రభుత్వం, భూదాన్‌బోర్డుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటీషనర్ తరఫు న్యాయ వాది కోర్టుకు తెలిపారు. దీనిపై సిబిఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయిం చాలని కోరారు. పిటీషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి, వివా దాస్పద భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దని ఆదేశించారు. దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు బయటి కొస్తాయన్నారు. ఈ మేరకు ప్రభుత్వ, సిబిఐ, ఇడితోపాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. విచారణను హైకోర్టు సెలవుల తర్వాత చేపట్టేందుకు జూన్ 26కు వాయిదా వేశారు.

# 27 వరకు ఒయు పిహెచ్‌డి ఎంట్రన్స్ పరీక్షలు

**హైదరాబాద్**,ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనూ ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం నేటి(శుక్రవారం) నుంచి 27 వరకు ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. పరీక్షలను ప్రతి రోజూ మూడు సెషన్‌లలో నిర్వహించనున్నట్టు ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 49 సబ్జెక్టుల్లో పిహెచ్‌డి అడ్మిషన్లను తీసుకోనున్నట్టు తెలిపారు. పిహెచ్‌డి అడ్మిషన్ల కోసం 9747 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. కంప్యూటర్ బేస్డ్ విధానం(సిబిటి)లో పరీక్షలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మూడు సెషన్‌లలో భాగంగా ఉదయం సెషన్ 9.30 గంటల నుంచి 11 గంటల వరకు.. రెండో సెషన్ మధ్యాహ్నం 12.30 గంటగల నుంచి 2 గంటల వరకు.. మూడో సెషన్‌ను మధ్యాహ్నం 3.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో నీల వెంకటేష్, జిల్లపల్లి అంజీ తదితరులు

# బిసిలకు రిజర్వేషన్‌లు పెంచాకే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

**హైదరాబాద్ (సైఫాబాద్)**, ఏప్రిల్ 25(జర్నలిస్ట్ ఫైల్): బిసిల రిజర్వేషన్‌లను 42 శాతంకు పెంచిన తరువాతే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎని న్నికలు జరపాలని, లేని పక్షంలో యుద్ధమే జరుగుతుందని, 1000 మంది బిసిలు ఆమరణ నిరాహారదీక్ష చేస్తారని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. నేడు రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపుతామని ప్రకటించారని కాని బిసిల రిజర్వేషన్‌లను విషయాన్ని ప్రస్తావించలేదని చెప్పారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ వాస్తవానికి 12 నెలల క్రితమే జరగవలసిన పంచాయితీరాజ్ ఎన్నికలు బిసిల రిజర్వేషన్‌ల గురించి వాయిదాల మీద వాయిదాలు వడుతూ జాప్యం జరిగిందని ప్రస్తుతం బిసిల రిజర్వేషన్‌ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదని, ఈ సమస్య పరిష్కారం కాకుండా రిజర్వేషన్‌లు పెంచకుండా ఎన్నికలకు ఏలా వెళతారని ప్రశి న్నంచారు. బిసిల రిజర్వేషన్‌లను 20 శాతం నుంచి 42 శాతంకు పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసిన ప్రభుత్వం ఇంతవరకు జివొ జారీ చేయలేదని, జివొ జారీ చేసిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని, రిజర్వేషన్‌లను పెంచడానికి ఏలాంటి ఇబ్బందులు ప్రస్తుతం లేవని, తక్షణమే జివొ జారీ చేసి స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపాలని డిమాండ్ చేశారు. లేకపోతే బిసి సంఘాలు చూస్తు ఊరుకోవని, తాడోపేడో తెల్చుకోవడానికి సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించారు. కే ంద్ర ప్రభుత్వం బిసిల రిజర్వేషన్‌లను 9వ షెడ్యూల్డ్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిసి నాయకులు నరసింహాగౌడ్, జిల్లపల్లి అంజీ, మణికంఠ, రాజు నేత, రవికుమార్, ఎస్.లక్ష్మీనారాయణ, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గాం దాడిపై విదేశీ మద్దతు కూడగడుతున్న భారత్

## దాయాదిని ఏకాకిని చేయాలనే టార్గెట్

**న్యూఢిల్లీ**, ఏప్రిల్ 25 : పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో జర్మనీ, జపాన్, పోలాండ్, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, ఖతర్‌తో సహా అనేక దేశాల రాయబారులతో విదేశాంగ మంత్రిత్వ శాఖ సౌత్ బ్లాక్‌లోని కార్యాలయంలో కీలక సమావేశం నిర్వహించింది. పహల్గాం దాడి ఘటన ఆయా దేశాల రాయబారులకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వివరించారు. పాక్ అండతో ఉగ్రవాదులు ఘాతుకానికి పాల్పడ్డ తీరును ఆయా దేశాలకు వివరించి దాయాది దేశాన్ని ఏకాకిని చేసేదిశగా కేంద్రం రాయబారులతో సమావేశం ఏర్పాటు చేసింది. ప్రపంచ దేశాల ముందు పాకిస్తాన్‌ను ఎండగట్టేందుకు ఉగ్రదాదుల దాడిని ప్రపంచదేశాలకు వివరించే ప్రయత్నం చేసింది. చైనా, కెనడాతో సహా జీ20 దేశాలు, ఎంపిక చేసిన దేశాల రాయబారులకు పహాల్గాం ఉగ్రవాద దాడి గురించి విదేశాంగ మంత్రిత్వ శాఖ వివరించింది. సమావేశం దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగింది. పహల్గాంలో ఉగ్రవాదులు ఎలా మారణకాండ సృష్టించారో వివరించి.. అంతర్జాతీయంగా ఆయా దేశాల మద్దతును కూడగట్టేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఇదిలా ఉండగా.. బుధవారం అర్ధరాత్రి విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్తాన్ అత్యున్నత దౌత్యవేత్త సాద్ అహ్మద్‌ను సైతం పిలిపించిన విషయం తెలిసిందే. భారత ప్రభుత్వం ఆయనకు 'పర్సన్ నాన్ గ్రాటా' నోట్‌ను జారీ చేసింది. పర్సన నాన్ గ్రాటా అంటే ఒక దౌత్యవేత్త లేదంటే.. ఓ విదేశీ వ్యక్తికి ఒక నిర్దిష్ట దేశంలో ప్రవేశం లేదంటే.. బస నిరాకరించినట్లుగా అర్థం. భారతదేశం ఈ నోట్‌ను పాకిస్తాన్ దౌత్యవేత్తలకు అందజేసింది. వారంతా వారంలోగా భారత్‌ను విడిచి వెళ్లాల్సి ఉండనున్నది. దక్షిణ కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. బుధవారం జరిగిన సీసీఎస్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహా ఇతర సీనియర్ మంత్రులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉగ్రవాద దాడిని తీవ్రంగా పరిగణించింది. న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌లో నియామకమైన రక్షణ, నావికాదళం, వైమానిక దళ సలహాదారులను పర్సన నాన్ గ్రాటా గా ప్రకటించాలని సీసీఎస్ నిర్ణయించిందని విదేశాంగ కార్యదర్శి తెలిపారు. ఈ క్రమంలో ఆయా దౌత్యవేత్తలను వారం రోజుల్లోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశించారు. దీనితో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్ నుంచి భారతదేశం తన సైనిక సలహాదారులను సైతం వెనక్కి పిలువనున్నది. అట్టారి చెక్ పోస్ట్‌ను తక్షణమే మూసివేయాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. చెల్లుబాటు అయ్యే పత్రాలతో ఈ మార్గం ద్వారా ఇప్పటికే భారతదేశంలోకి ప్రవేశించిన వారు మే 1, 2025 నాటికి అదే మార్గం ద్వారా తిరిగి రావాలని సూచించింది. పాకిస్తాన్‌తో సింధు జల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేయాలని కూడా భారతదేశం నిర్ణయించింది. సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తాన్ పౌరులు ఇకపై భారత్‌లో ప్రయాణించేందుకు అనుమతి ఇవ్వరు. వీసా స్కీమ్ కింద భారతదేశంలో ఉన్న పాకిస్తానీ పౌరులు 48 గంటల్లోపు దేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది.



# ఏరివేతతో రణరంగంగా మారిన కర్రెగుట్టలు

## మూడురోజులుగా కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్

## ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతి..

## ఇద్దరు జవాన్లకు గాయాలు

## అడవిలోకి వెళ్లవద్దని ఆదివాసీలకు హుకుం

**చర్ల**,ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :తెలంగాణ చత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలు అటవి ప్రాంతం రణరంగంగా మారింది.మావోయిస్టు తెలంగాణా చత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన సీనియర్ మావోయిస్టు సభ్యులు కేంద్రకమిటీ సభ్యులు కర్రెగుట్టలను సేఫ్ జోన్ గా భావించి ఆ ప్రాంతంలో తలదాచుకున్నట్లు కేంద్ర రాష్ట్ర ఇంటెలిజెన్సీ వర్గాల సూచనలతో గత మూడురోజులుగా కర్రెగుట్టలు ను చుట్టుముట్టాయి భద్రతా బలగాలు.సుమారు రెండువేలకు పైగా విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న కర్రెగుట్టలను భద్రతా బలగాలు నాలుగు వైపులా చుట్టుముట్టి సెర్చ్ ఆపరేషన్ చేపట్టింది. గురువారం హెలికాప్టర్లు డ్రోన్ల సహాయంతో మావోల స్థావరాలను లక్షంగా చేసుకొని పెద్దఎత్తున బాంబులు వేయడంతోపాడు కూబింగ్ చేపట్టడంతో ముగ్గురు మహిళా మావోయిస్టులు మృతిచెందగా ఇద్దరు జవాన్లకు గాయలైనట్లు తెలిసింది. పెద్ద ఎత్తున మావోలు గాయపడే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్ కౌంటర్ ను బస్తర్ ఐజి సుందర్ రాజ్ ధృవీకరించారు.

**గుట్టలపై చక్కర్లు కొడుతున్న హెలికాప్టర్లు..**

గురువారం కర్రెగుట్టల సమీపంలోని చిన ఉట్లపల్లి పెద ఉట్లపల్లి టీమారంపాడు పూజరికాంకేర్ గ్రామాలకు వెళ్లిన మీడియా బృందానికి ఆ గ్రామాల్లో నిషిద్ధ వాతావరణం నెలకొంది. మూడురోజులుగా ఆయా గ్రామాల్లోని ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యామని పోలీసులు గ్రామాలు విడిచి అటవి ప్రాంతంలోని వెళ్లవద్దని ఆదేశించారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చెయ్యాల్లో పాలుపోని స్థితిలో ఇళ్లలోనే ఉంటున్నామని తెలిపారు.

**కొనసాగుతున్న సెర్చ్ ఆపరేషన్**

కర్రెగుట్టలనే లక్ష్యంగా చేసుకొని గత మూడు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుంది.మరో రెండురోజులు సెర్చ్ ఆపరేషన్ కొనసాగనున్నట్లు తెలుస్తుంది.

**టార్గెట్ హిడ్మా..**

పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ కమాండర్ మోస్టు వాంటెడ్ మాడ్వీ హిడ్మా ఆలియాస్ లక్షంగా ఆపరేషన్ కర్రెగుట్టలు సాగుతున్నట్లు సమాచారం. కర్రెగుట్టల్లో హిడ్మా ఉన్నట్లు నిఘా వర్గాలు పసిగట్టడంతోనే ఆపరేషన్ హిడ్మా లక్షంగానే కూబింగ్ నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. బస్తర్ ఐజి సుందర్ ముగ్గురు మహిళా మావోయిస్టు చనిపోయారని ప్రకటించిన నేపద్యంలో వారు పిఎల్ జి ఏ మొదటి బెటాలియన్ సభ్యులుగా బావిస్తున్నారు.దీంతో కచ్చితంగా హిడ్మా ఉండవచ్చినా ఓ అంచనాకు వచ్చినట్లు రూఢీ అవుతుంది.హిడ్మా కర్రెగుట్టల్లో ఉంటే మరికొందరు అగ్రనేతలు అక్కడే ఉండే అస్కారం లేకపోలేదు.ఈ క్రమంలో ఆపరేషన్ మరింత పకడ్బందీగా సాగే అవకాశం ఉంది.కర్రెగుట్టల్లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు తెలంగాణా రాష్ట్ర కమిటీ అగ్రనేతలు అక్కడే మకాం వేసినట్లు ఉన్నతాధికారులు ఓ అంచనాకు వచ్చారు.ఎన్ కౌంటర్ ఘటనా ప్రదేశంలో పెద్ద ఎత్తున ఆయుధాలు మందుగుండి సామాగ్రి ఇతర నిత్యవసర వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.

**దీనంగా ఆదివాసీగా గ్రామాలు**

చత్తీస్‌గఢ్ అటవి ప్రాంతంలోని కర్రెగుట్టల్లో జరుగుతున్న తాజా పరిస్థితుల్లో ఆదివాసీల జీవనం కడుదమనీయంగా తయారైంది. కరవమంటే కప్పకు కోపం విడవమంటే పాముకు కోపం అన్న చందంగా ఉంది వారి జీవన గమనం.. తినడానికి నిత్యవసర వస్తువులు కావాలన్ని ఎటుపాలేని పరిస్థితి వెళ్దామంటే వెళ్లనీయరు తినాలన్నా కష్టతరమైన పరిస్థితి అటవి ప్రాంతంలోని బాంబుల మోతతో ఆదివాసీ చిన్నారుల పరిస్థితి అత్యంత దమనీయంగా మారింది.ఎన్నడూ చూడని శబ్ధాలు అలజడులతో ఆదివాసీలు బ్రతుకు జీవుడా అంటు జీవనాన్ని సాగిస్తున్నారు.

# కాంగ్రెస్‌కు పాకిస్థాన్‌పై ప్రేమ కొత్తది కాదు

## రాష్టానికి చెందిన కొందరు నేతలు పాక్‌ను ప్రేమిస్తున్నామని అంటున్నారు!

## రాజకీయ లబ్ధి కోసం భద్రతావైఫల్యమంటూ తప్పుడు ప్రచారం చేయొద్దు:బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్**, ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్‌పై ఉన్న ప్రేమ కొత్తది కాదని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. జమ్మూ కాశ్మీర్, పహల్గంలో దుర్ఘటనలో మరణించిన వారికి సంతాప సూచకంగా పార్టీ కార్యాలయంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థగత) చంద్రశేఖర్ తివారి, రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పాకిస్తాన్ విషయంలో ఇప్పటికే మన రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాను ప్రేమిస్తున్నారని అంటున్నారన్నారు. అలాంటి నేతలకు భారత భద్రతపై మాట్లాడే



అర్హత లేదని ఆయన అన్నారు. తాజాగా జరిగిన ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతుందన్నారన్నారు. కాంగ్రెస్ నేతలు సిడబ్ల్యుసి సమావేశంలో దాడి ఘటనను పొలిటికల్ ఈవెంట్లా మార్చే ప్రయత్నం చేశారని ఆరోపించారు. భద్రతా సమస్యపై అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కాంగ్రెస్ పూనుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు హిందువులపై దాడులను సెపంగా చూపించి సాఫ్రాన్ టెర్రరిజం అంటూ మాట్లాడినవాళ్లే ఇప్పుడు ఇస్లామిక్ టెర్రరిజం, జిహాదీ టెర్రరిజం అనే పదాలను ఉపయోగించేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు. రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అతని వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కావాల్సినప్పుడు మాట్లాడే బిఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం నోరు మెదపక పోవడమేమిటన్నారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తుందా? అన్న సందేహం వ్యక్తం చేశారు. ట్విట్టర్‌లో చురుగ్గా ఉండే కెటిఆర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లీస్‌కు సహకరించారని అన్నారు. చివరగా కాంగ్రెస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, దేశ భద్రత వంటి సున్నిత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదన్నారు.

# ఉపాధి హామీ పనులకు కేంద్రం కొర్రీలు

## పెండింగ్ పనులకు మంగళం.. ఇలాగైతే పనిదినాల కల్పన కష్టమే

## కేంద్రం తీరుపై కార్మిక సంఘాల అభ్యంతరం

**హైదరాబాద్**,ఏప్రిల్ 25(జర్నలిస్ట్ ఫైల్): ఉపాది హామీ పథకంపై మొదటి నుంచి నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం కొత్త కొత్త కొర్రీలు పెడుతునే ఉంది.కొన్ని సంవత్సరాలుగా పనిదినాలు తగ్గించుకుంటూ వస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి. ఇదే కోవలో పెండింగ్ పనులు పక్కన పెట్టి కొత్త వాటిని చేపట్టాలని మార్గదర్శకాలను కూడా విడుదల చేసింది. దీంతో లక్ష్యం మేరకు పనిదినాలు కల్పించడం కష్టమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఉపాది హామీలో కొత్త పనులు చేపట్టాలని కేంద్రం నిర్దేశించడపై రాష్ట్రప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 12 కోట్ల పనిదినాలకు ఇప్పటివకే 10.3 కోట్ల పనిదినాలు పూర్తి చేసింది.మిగిలిన 27 రోజుల్లో 1.7 కోట్ల పనిదినాలు కల్పించాల్సి ఉంది.ఈ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పనులపై దృష్టిసారించింది.

పేదలకు ఉపాదినిచ్చే ఆర్థిక ఆహార సాధికారత కల్పించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన ఈ పథకంపై కేంద్రం మొదటి నుంచి నిర్లక్ష్యం వహిస్తూనే ఉంది. వేతనాలు ఇవ్వడం, పనిదినాల పెంపై నిర్లక్ష్యం వహించడం, చేపట్టిన పనులే మళ్ళీ చేస్తున్నారనే సాకుతో పాత పనులకు మంగళం పాడింది. ఈ నిబంధనతో పనులు పూర్తి చేసేందుకు అవరోదాలు ఎదురవుతున్నాయి. దీంతో గ్రామీణులకు మౌలిక సౌకర్యల కల్పన ఇబ్బందిగా మారింది. ఉపాధి హామీ కింద పాత పనులనే చేపట్టవద్దని కేంద్రం జారీ చేసిన ఆదేశాలపై కార్మిక సంఘాల నేతలు కూడా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో పనిదినాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్రానికి లేఖ రాసిన సంగతి తెలిసిందే.2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం 12 కోట్ల పనిదినాలు కేటాయించాలని కోరగా..కేంద్రం మాత్రం కేవలం 6.5 కోట్ల పనిదినాలనే మంజూరు చేసింది.గత సంవత్సరం 8 కోట్ల పనిదినాలను ఇచ్చిన కేంద్రం ఈసారి వాటిని 1.5 కోట్లతో తగ్గించింది. అవసరాల ప్రాతిపదికన పనులను చేపట్టాలని స్పష్టంగా రాష్ట్రానికి లేఖ ద్వారా తెలియజేసింది.

గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద విస్తృతంగా పనులు చేపట్టారు. కేంద్రం ఏడాదికి 8 కోట్ల పనిదినాలు మంజూరు చేసినప్పటికీ.. రాష్ట్రం వాటికంటే ఎక్కువ పనులను పూర్తి చేసింది. 2021-22, 202-2 23 ఆర్థిక సంవత్సరాల్లో 10 కోట్ల చొప్పున, 2023-24లో 11 కోట్లు, 2024-25లో 12 కోట్ల పనిదినాలు పూర్తి చేశారు. అయితే ఈ ఏడాది మాత్రం కేంద్రం కేటాయింపులను తగ్గించి 6.5 కోట్ల పనిదినాలకు పరిమితం చేసింది. అలాగే తాము నిర్దేశించిన పనులే చేయాలని ఆంక్షలు విధించింది.

గత సంవత్సరం కొన్ని జిల్లాల్లో వంద శాతం కంటే ఎక్కువ పనులు నమోదవడం పట్ల కేంద్రం అనుమానం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ప్రత్యేక బృందాలను రాష్ట్రానికి పంపి క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించింది. కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా పనులు జరిగినట్లు గుర్తించి ఈ ఏడాది పనిదినాల కేటాయింపును తగ్గించినట్లు సమాచారం. కేంద్ర చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఉపాధి నిధులను రహదారులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు వినియోగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ఈసారి చేపల కొలనుల నిర్మాణాన్ని కూడా ప్రారంభించింది. అయితే, పనిదినాలు తగ్గించడంతో ఈ కార్యక్రమాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# పిజి ఇసెట్‌కు 7,706 దరఖాస్తులు

## మే 19 తుది గడువు

## జూన్ 16 నుంచి 19 వరకు పరీక్షలు

**హైదరాబాద్**, ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో.. పీజీ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2025కి గురువారం సాయంత్రం 7706 దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తులను మార్చి 17 నుంచి స్వీకరించడం ప్రారంభించినట్టు పిజిఈ సెట్-2025 కన్వీనర్ ప్రొఫెసర్ అరుణ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను స్వీకరించడానికి మే 19 తుది గడువుగా ప్రకటించారు. గురువారం సాయంత్రం వరకు 7706 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. దరఖాస్తుల్లో అత్యధికంగా ఫార్మసీకి 3179 దరఖాస్తులు రాగా.. ఆ తరువాత 1984 దరఖాస్తులు సీఎస్ఈకి వచ్చాయి. సివిల్ ఇంజనీరింగ్‌కి 631, ఈసీఈకి 761, మెకానికల్ ఇంజనీరింగ్‌కి 238,మైనింగ్ ఇంజనీరింగ్‌కి 38 దరఖాస్తులు వచ్చానట్టు తెలిపారు. పరీక్షలను జూన్ 16 నుంచి 19 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను సిబిటి విధానంలో నిర్వహించనున్నారు.

# ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తులు

## మే 15 వరకు స్వీకరణ

## 239 కాలేజీల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

## సొసైటీ సెక్రటరీ అలగు వర్షిణి

**హైదరాబాద్**, ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : రాష్ట్రంలో కొనసాగుతున్న ఎస్సీ గురుకుల జూనియర్ కాలేజీల్లో ఇంటర్ అడ్మిషన్లకు నేటి(శుక్రవారం) నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను జారీ చేసినట్టు ఎస్సీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ విఎస్ అలగు వర్షిణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వున్న 239 విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరంలో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్టు కార్యదర్శి అలగు వర్షిణి తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఈసితోపాటు ఒకేషనల్ గ్రూపుల్లో అడ్మిషన్లను ఇవ్వనున్నట్టు తెలిపారు. అడ్మిషన్ల కోసం సొసైటీ అధికారిక వెబ్‌సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అడ్మిషన్‌ల కోసం విద్యార్థులు దరఖాస్తు చేసుకునే ముందుగా కుల ధ్రువీకరణ, ఆదాయం (01.01.2024 తర్వాత తీసిన) ధ్రువ పత్రాలు ఆన్లైన్ లో సమర్పించవలసి ఉంటుందని తెలిపారు. ఈ రెండు ధ్రువ పత్రాలు సిద్ధంగా పెట్టుకోవాలని.. పూర్తి వివరాలు తెలుసుకునేందుకు విద్యార్థులు సొసైటీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలని కార్యదర్శి గారు సూచించారు. దరఖాస్తులను మే 15 వరకు స్వీకరించనున్నట్టు తెలిపారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎబివిపి ఆందోళనకారులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

# అడ్మిషన్ల పేరిట లక్షలు వసూలు చేస్తున్న కళాశాలపై కఠినచర్యలు తీసుకోవాలి: ఎబివిపి

**హైదరాబాద్ (బేగంబజార్)**, ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) : అడిష్మన్ల పేరిట లక్షలకు,లక్షలు ముందే వసూలు చేస్తున్న కళాశాలపైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఎబివిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు గురువారం నాంపల్లి ఇంటర్‌మీడ్మియేట్ బోర్డు కార్యాలయం ముందు ఎబివిపి ఆద్వర్యంలో పెద్దఎత్తున్న ఆందోళన చేశారు.కార్యాలయం లోపలికి చొచ్చుకు పోయేందుకు ప్రయత్నించిన ఎబివిపి విద్యార్ధి సంఘాల ప్రతినిధులను పోలీసులు అదుపులోకి తీసుకుని ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇంటర్ మీడియట్ అడ్మిషన్లు ఆన్‌లైన్ ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ విడుదల చేశారు.బోర్డు నియమ,నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని,బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న కళాశాలపైన చర్యలు తీసుకోవాలన్నారు. నిరసన వ్యక్తం చేశారు.పోలీసులకు విద్యార్థులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అసలు విద్యాసంవత్సరం ప్రారంభం కాక ముందే ఎలా అడిష్మన్లు తీసుకుంటారన్నారు. కళాశాల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవ హరిస్తుందన్నారు. కళాశాలపై చర్యలు తీసుకోక పోతే ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. పోలీసులకు,విద్యార్ధులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. ఎట్టకేలకు పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన కారులను అరెస్ట్‌చేసి తీసుకువెళ్లారు. నలువైపుల్లా ట్రాఫిక్‌జాం చోటు చేసుకుంది.

**మౌలిక సదుపాయాలు కల్పించండి.. విద్యార్థినుల ఆందోళన**

**హైదరాబాద్ (అఫ్జల్‌గంజ్)**,ఏప్రిల్ 25 (జర్నలిస్ట్ ఫైల్) :కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో వసతి గృహంలో మౌలిక సదుపాయాలు లేవంటూ విద్యార్థినులు పెద్ద ఎత్తున్న ఆందోళన చేశారు. గురువారం ఉపకులపతి చాంబర్ ముందు విద్యార్థినులు ఎదుట బైఠాయించి నిరసనకు దిగారు.హాస్టల్‌లో మంచినీరు, మరుగుదోడ్లు సరిగా లేవని, క్యాంపస్‌లో పాములు తిరుగుతున్నాయని, ఎలుకలు ఉన్నాయన్నారు. కుక్కలు సంచరిస్తున్నట్లు విద్యార్థినులు వాపోయారు. పలుసార్లు ఉప కులపతికి విన్నవించినప్పటికి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు చెప్పారు. లేనిపక్షంలో ఆందోళన ఉదృతం చేస్తామన్నారు.

# ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అదేశానుసారం బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు బాపట్ల నియోజకవర్గంలో తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. రెవిన్యూ 3,పిర్యాదులు 2 ,లోన్లు గురించి 3,రోడ్లు కాలువలు 3,మొత్తం 11 అర్జీలు స్వీకరించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలియజేశారు.

# మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ




**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గణపతి నగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో మలేరియా నివారణ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష ఈ ర్యాలీ ని ప్రారంభించారు. మలేరియా అంతం మనతోనే అంటూ సిబ్బంది తో ప్రతిజ్ఞ చేయించారు. అనాఫిలిస్ అనే ఆడ దోమ ద్వారా మలేరియా వ్యాప్తి చెందుతుందన్నారు. వ్యాధి సోకిన వారికి వణుకుతో కూడిన తీవ్రమైన చలి జ్వరము, వాంతులు, చెమటలు పోయుట, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, లక్షణాలు ఉంటాయన్నారు. కొన్ని సందర్భాలలో బ్రెయిన్ కి ఇన్ఫెక్షన్ తో స్పృహ కోల్పోవడం, కోమాలోకి వెళ్లే ప్రమాదం కూడా ఉందన్నారు. మలేరియా రక్తంలోకి ప్రవేశించడం ద్వారా జాండీస్, కిడ్నీ దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. మలేరియా సోకకుండా పలు జాగ్రత్తలు పాటించాలన్నారు. దోమలు కుట్టకుండా పొడవాటి దుస్తులు ధరించడం, పరిసరాలు నీరు నిలవకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. దోమతెరలు, మస్కిటో కాయిల్స్ వాడాలన్నారు. నీటి తొట్టెలపై దోమలు చేరకుండా మూతలు వేయాలని సూచించారు. మలేరియా లక్షణాలు కనిపిస్తే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ అనూష తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ సిబ్బంది దిల్షా, వరలక్ష్మి, ధనలక్ష్మి, మలేరియా సిబ్బంది సాగర్, సైదులు, వాసు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పాపం - విద్యార్థుల పాలిట శాపం



- వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య

**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** అందరికీ విద్య అందించడం అసలు ప్రభుత్వం బాధ్యతే కాదన్నట్లు.. కార్పొరేట్ విద్యా సంస్థల కొమ్ము కాస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరి వలన గతేడుతో పోలిస్తే ఈ ఏడు పదవ తరగతి పరీక్షా ఫలితాలు దిగజారాయని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ధ్వజమెత్తారు. చంద్రబాబు పాపం పేద విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆయన మండిపడ్డారు.
శుక్రవారం పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, పదో తరగతి ఫలితాలతో చంద్రబాబు చేతగానితనం మరోసారి బయటపడిందని విమర్శించారు. అమ్మ ఒడికి మంగళం పాడేసి.. సర్కార్ బడులను నిర్లక్ష్యంతో భ్రష్టు పట్టించారని ఆయన నిందించారు. అందుకే వైయస్ జగన్ హయాంతో పోలిస్తే పాస్ పర్సెంటేజ్ భారీగా తగ్గిందని ఆయన ఆరోపించారు.
నాడు విద్యాసంస్కరణలతో పాటు అమ్మ ఒడి వంటి అనేక పథకాలతో వైయస్ జగన్ అత్యుత్తమ ఫలితాలు రాబట్టారని పానుగంటి చైతన్య తెలిపారు. నేడు ఆయా పథకాలన్నీ అటకెక్కించి పేద విద్యార్థులను చదువుకు దూరం చేశారన్నారు. 2024లో మొత్తం 2800 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తే.. 2025లో అది 1680 పాఠశాలలకు పడిపోయిందని ఆయన వివరించారు. గతంతో పోలిస్తే 5.5 శాతం తక్కువ ఉత్తీర్ణత నమోదైందని ఆయన వెల్లడించారు.
ఇంగ్లీష్ మీడియంపై కక్ష, యూపీ పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల తొలగింపు వంటి అస్తవ్యస్తమైన నిర్ణయాల వలనే ఫలితాలు దారుణంగా దెబ్బతిన్నాయని పానుగంటి అభిప్రాయపడ్డారు. మరోవైపు గతేడాది సెప్టెంబర్ వరకు టీచర్ల సర్దుబాటు చర్యలతోనే విద్యా సంవత్సరంలో విలువైన సమయమంతా వృథా అయిపోయి ఫలితాలు అడుగంటాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు మీకు 15వేలు, మీకు 15వేలు అని ఊదరగొట్టిన చంద్రబాబు, నారా లోకేష్ ఇప్పుడు మీకేం లేదు.. మీకేం లేదు.. అంటూ విద్యార్థులకు పంగనామాలు పెట్టారని వ్యాఖ్యానించారు. పేద విద్యార్థులంటే ఎందుకంత కోపమో వారు బదులీయాలని పానుగంటి చైతన్య వారిని డిమాండ్ చేశారు.

# టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ సేవలు



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** గ్రీవెన్స్ ముఖ్య ఉద్దేశం ప్రజల సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపడమేనని,టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి ఖుద్దూస్ అన్నారు.రాష్ట్ర పార్టీ ఆదేశములతో ,తెనాలి టిడిపి ఇంచార్జీ,శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సూచనలతో, తెనాలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించి ప్రజల నుండి పలు అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యల పరిష్కారం దిశగా, అధికారుల దృష్టికి తీసుకువెళతామన్నారు.కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్, వంగా సాంబి రెడ్డి,పెండేల వెంకట్రావు, జొన్నాదుల మహేష్,కనక రాంబాబు,మల్లవరపు విజయ్,డా.వేమూరి శేషగిరి రావు,అక్కిశెట్టి వేంకటేశ్వర రావు,ఈదర శ్రీను,మాదల కోటేశ్వరరావు,కిషోర్,గణేష్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణ చర్యలకు దాతల సహకారం ముదావహం

- మంత్రి నాదెండ్ల మనోహర్



**తెనాలి 25,(జర్నలిస్ట్ ఫైల్)** పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించే కార్యాచరణలో బారికెట్స్ ఏర్పాటుకు తోడ్పాటు నందించిన దాత సహకారం ముదావహమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.స్థానిక మార్కెట్ వంతెన పై నాలుగు రోడ్ల కూడలిలో, నూతన బారికెట్స్ ఏర్పాటుకు, నటరాజ్ జువెలరీ మార్ట్ అధినేత కొత్త మాసు కుమార్,
6 లక్షల రూపాయల వ్యయంతో సమకూర్చిన 35, బారికేడ్స్ ను, శుక్రవారం మంత్రి నాదెండ్ల మనోహర్ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించే కార్యాచరణకు దాతలు స్వచ్ఛందంగముందుకు వచ్చి తోడ్పడే విధానం అభినందనీయ
మన్నారు. ఈ సందర్భంగా 32 మంది ట్రాఫిక్ సిబ్బందికి యూనిఫామ్స్, దాత వితరణతొ పంపిణీ చేశారు. ఆటోలలో ప్రయాణికుల ఇబ్బందులను అధిగమించేందుకు, ఆటోలలొ, పోలీస్ శాఖ రూపొందించి, క్యుఆర్ కోడ్ స్టిక్కర్లను,ఆటో డ్రైవర్లకు అందజేశారు.డి.ఎస్.పి బి జనార్దన్ రావు మాట్లాడుతూ మార్కెట్ కూడలిలో నాలుగు వైపుల నుండి వచ్చే వాహనాల నియంత్రణలో, బారికెట్స్ అవసరాన్ని గుర్తించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన కొత్త మాసు కుమార్ కు, ధన్యవాదాలు తెలిపారు. కొత్త మాసు కుమార్ మాట్లాడుతూ, ట్రాఫిక్ నియంత్రణ అవసరాలకు, మునుముందు కూడా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శేషన్న, తహశీల్దార్ కెవి గోపాల కృష్ణ, తదితర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మలేరియా నిర్మూలన లక్ష్యంగా అవగాహన ర్యాలీ



**తెనాలి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం తెనాలి పాత ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఈరుగల అన్నపూర్ణ, మునిసిపల్ ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ హెలెన్ నిర్మల జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ, మలేరియాపై అవగాహన పెంపొందించడంతో పాటు ఈ వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా 2008 నుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు ప్రతి ఏటా ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. 2027 నాటికి మలేరియా కేసులను సున్నాకి తేచి, 2030 నాటికి దేశాన్ని మలేరియా రహిత భారతంగా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.
మలేరియా వ్యాధి చరిత్రను గుర్తుచేస్తూ, 1880లో చార్లెస్ లెవరన్ ప్లాస్మోడియం అనే పరాన్నజీవిని గుర్తించగా, 1897లో సికింద్రాబాద్‌లో సర్ రోనాల్డ్ రాస్ మలేరియా వ్యాప్తికి ఆడ ఎనాఫిలిస్ దోమలే కారణమని నిర్ధారించారని, దీనికి 1902లో నోబెల్ బహుమతిని అందుకున్నారని తెలిపారు.
ఇన్చార్జి సహాయ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ, ఆడ ఎనాఫిలిస్ దోమలే మలేరియాకు కారణమవుతాయని, వీటి పెంపకం నీటిలోనే జరిగేందున ప్రతి వారం ఒకసారి నీటి నిల్వలను ఖాళీ చేయాలని, అందుకే 'ఫ్రైడే డ్రై డే' పాటించాలని సూచించారు.
తెనాలి పట్టణ సబ్‌యూనిట్ అధికారి కంఠ ఉమాకాంత్ మాట్లాడుతూ, 2001లో నైజీరియాలో జరిగిన అబూజా డిక్లరేషన్ నేపథ్యంలో ఆఫ్రికా దేశాలు మలేరియా దినోత్సవాన్ని పాటించడం ప్రారంభించాయని, 2008 నుండి ఇది ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్నట్లు తెలిపారు.
అనంతరం, ఆరోగ్య విస్తరణ అధికారి అందే బాలచంద్రమౌళి మాట్లాడుతూ, సాయంత్రం వేళల్లో దోమలు ఇంటికి ప్రవేశించే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కిటికీలకు దోమతెరలు, పూర్తి వస్త్రధారణ పాటించడం వలన దోమ కాట్ల నుంచి రక్షణ పొందవచ్చని, దోమల నివారణతో మలేరియాతో పాటు డెంగ్యూ, చికెన్‌గునియా, జికా వంటి వ్యాధులనూ నివారించవచ్చని తెలిపారు.
ఈ కార్యక్రమంలో వార్డ్ హెల్త్ సెక్రటరీస్, ఆశా కార్యకర్తలు, మలేరియా%-%ఫైలేరియా సిబ్బంది, సెయింట్ పీటర్స్ నర్సింగ్ ఇనిస్టిట్యూట్, జీవనజ్యోతి హోఫ్ నర్సింగ్ విద్యార్థినులు, స్థానికులు పాల్గొన్నారు. శివాజీ చౌక్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి, మలేరియా నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి సెయింట్ పీటర్స్ డైరెక్టర్ కాకి సుమన్, ప్రిన్సిపల్ డి. సునీత, టీచర్ ఎం. శ్రీకన్య సహకరించారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన పల్నాడు జిల్లా కలెక్టర్



**కారంపూడి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించారు.
పలనాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు శుక్రవారం కారంపూడి వద్ద మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా, ఆయన కూలీలకు అవసరమైన మౌలిక వసతులు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదో అడిగి తెలుసుకున్నారు.
కలెక్టర్ మాట్లాడుతూ, లేబర్ మొబైల్ జేషన్ జాగ్రత్తగా నిర్వహించాలన్న మాట చెప్పారు. ఫిబ్రవరి 2025 నాటికి కూలీలకు వేతనాలు అందాయా లేదా అన్న విషయంపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్చి నెలకు సంబంధించిన నిధులు రెండు మూడు రోజుల్లో అందుబాటులోకి రానున్నాయని ఆయన తెలిపారు.
ఈ నేపథ్యంలో, సోమవారం నాటికి ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ ఫారం ఫీడ్స్ ప్రారంభించాలని, అలాగే, వారి పైన మరియు సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు.
తర్వాత, పశువులకు ఎండ తీవ్రత దృష్ట్యా దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను కూడా ఆయన పరిశీలించారు. వీటిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, నీటి తొట్ల ఏర్పాటులో ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఏర్పాటు చేయాలని, ఎటువంటి వక్రీకరణలు ఆమోదించబోమని చెప్పారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారి మురళీకృష్ణ, పిడి డ్వామా సిద్ధి లింగమూర్తి, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో "చెక్ బీపీ, స్టాప్ స్ట్రోక్" క్యాంప్ నిర్వహణ



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రభుత్వ సమగ్ర వైద్యశాల, గుంటూరు నందు ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "చెక్ బీపీ, స్టాప్ స్ట్రోక్" అనే క్యాంప్ నిర్వహించారు. అంతర్జాతీయ బ్రెయిన్ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా, పట్టణంలోని వివిధ ప్రదేశాల్లో ప్రజలకు రోగులకు బీపీ మరియు షుగర్ చెక్ అప్ చేయబడింది.
ఈ కార్యక్రమం జిహెచ్ అం గుంటూరు వద్ద కూడా నిర్వహించడం జరిగింది. సుమారు 300 మంది రోగులు ఈ శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. సుందరాచారి, సూపర్నెంట్ డాక్టర్ ఎస్ఎస్వీ రమణ, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ పి విజయ, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ అరుణ, డాక్టర్ బిందు నర్మదా, డాక్టర్ భార్గవి దేవి, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు రోటరీ క్లబ్ గుంటూరు సంయుక్తంగా నిర్వహించారు.

# బేతపూడిలో ప్రమాదవశాత్తు మరణించిన 15 పాడి గేదెలు

- సహృదయంతో పాడి రైతు కుటుంబాన్ని ఆదుకున్న మంత్రి నారా లోకేష్
- స్థానిక నాయకుల ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత
- మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన బాధిత రైతు కుటుంబం



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ పాడి రైతు కుటుంబానికి అండగా నిలబడి తన సహృదయాన్ని మరోసారి చాటుకున్నారు. మంగళగిరి మండలం, బేతపూడి గ్రామానికి చెందిన కలవకొల్లు ప్రసాద్ రావు యొక్క 15 పాడి గేదెలు ప్రమాదవశాత్తు ఐదు రోజుల క్రితం మృతి చెందాయి. రూ. 18 లక్షల విలువైన పాడి గేదెలు మృతి చెందటంతో తమ కుటుంబం జీవనాధారం కోల్పోయామని, తమను ఆదుకోవాలని ప్రసాద్‌రావు మంత్రి నారా లోకేష్‌ను స్థానిక నాయకుల ద్వారా కోరారు. స్పందించిన మంత్రి నారా లోకేష్ శుక్రవారం స్థానిక నాయకుల ద్వారా రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందజేయించారు. ఆర్థిక సహాయం అందజేయడం పట్ల రైతు కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కలవకొల్లు ప్రసాద్ రావు మిత్రులు అందరూ కలిసి మరో రూ. 3 లక్షలు అందజేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావులు మాట్లాడుతూ పాడి గేదెలు మృతి చెందటంతో ప్రసాద్‌రావు కుటుంబం ఎంతో నష్టపోయిందని, ప్రతిరోజు పాలిచ్చే గేదెలు మృతి చెందడం ఎంతో బాధాకరం అన్నారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి నారా లోకేష్ స్పందించి సహృదయంతో రైతు కుటుంబాన్ని ఆదుకున్నారని అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలోని పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు. అలాగే ఎమ్మెల్యేగా భారీ మేజార్టీతో గెలిచి మంత్రి అయిన తర్వాత కూడా ఏ సమస్యతోనైనా ఏవరైనా ఇబ్బంది పడుతుంటే వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎర్రగుంట్ల భాగ్యారావు, మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, కోసూరు గోవిందరావు, గైరుబోయిన భాస్కరరావు, తాడిబోయిన వెంకటేశ్వరరావు, జూట్రు దుర్గారావు, రెడ్డి శ్రీనివాసరావు, జూట్రు ఆదినారాయణ, కల్వకొల్లు నరసింహస్వామి, ఆరుద్ర శివాజీ, కర్నాటి శ్రీనివాసరావు, అడపా మోహన్ రావు, అడపా నాగరాజు, నక్కా బాలకోటి, పందేటి తిరుపతయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, కర్నాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ ద్వారా మహిళల రక్షణకు అవగాహన కల్పిస్తున్న శక్తి టీం



**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మహిళలు మరియు బాలికల రక్షణ కోసం రూపొందించిన "శక్తి" యాప్ గురించి విస్తృత అవగాహన కార్యక్రమం నగరంలో కొనసాగుతోంది.
మహిళా పోలీస్ స్టేషన్ ఎ.సి.పి. కె.లతాకుమారి పర్యవేక్షణలో, శక్తి టీం బృందాలు మహిళలు, విద్యార్థినిలు, గృహిణులు ఈ యాప్ ఉపయోగాలు మరియు దాని ప్రాధాన్యం గురించి వివరించనిచ్చారు.
ఈ కార్యక్రమంలో భాగంగా, శక్తి టీం బృందాలు మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆంధ్రా లేయోలా, ఎస్.ఆర్.ఆర్. & సి.వి.ఆర్. కళాశాలలలో మరియు ఇతర ప్రదేశాలలో యువతకు, మహిళలకు శక్తి యాప్‌ను మొబైల్‌లో డౌన్లోడ్ చేసుకోవడం, దాని ఉపయోగాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థలు, మానవ అక్రమ రవాణా, ఫోక్సో యాక్ట్, మాదకద్రవ్యాల నిషేధం, డయల్ 112, 1098, 1930 వంటి టోల్-ఫ్రీ నంబర్లు గురించి అవగాహన కల్పించారు.
ఈ యాప్ ద్వారా మహిళలు తమను రక్షించుకునేలా పోలీసు సహాయం పొందవచ్చని, ఏదైనా ఆపద సమయంలో 10 నిమిషాలలో బాధితులకు సహాయం అందించగలుగుతామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల భద్రత కోసం శక్తి టీం నిరంతర కృషి చేస్తోంది.

# నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేయాలి



- కాంట్రాక్టర్లకు నగర కమిషనర్ ఆదేశం

**గుంటూరు, ( జర్నలిస్ట్ ఫైల్ ) :** నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం ఆయన కొరెటేపాడు, పెద్దపలకలూరు రోడ్, ఉద్యోగనగర్, జేకేసి నగర్ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ టెండర్ అగ్రిమెంట్ లోని గడువు మేరకు పనులు పూర్తయ్యేలా చూడాలని, ఆలస్యం జరిగితే ప్రజలకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. పనులు జరుగుతున్న దశలోనే నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఎఇలు, ఎమినిటీ కార్యదర్శులు పర్యవేక్షించాలన్నారు. నాణ్యత లోపాలపై ఫిర్యాదులు వస్తే సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సిసి రోడ్లకు ముందు డ్రైనేజీ వ్యవస్థ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయాల వారీగా త్రాగునీటి సరఫరా సమయాల్లో శాంపిళ్లు సేకరించాలని, కలుషిత జలాలు సరఫరా అవుతున్నట్లు గుర్తిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ఈ పర్యటనలో డీఈఈలు రమేష్ బాబు, శ్రీనివాస్, ఎస్ఎస్ సోమశేఖర్, ఏఈలు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదముష్కర్లను తుద ముట్టించండి



- మేమంతా ప్రధాని మోదీ వెంటె
- కూటమి నాయకులు

తెనాలి,( జర్నలిస్ట్ ఫైల్)ఉగ్రవాదముష్కరులను తుద ముట్టించి భారతదేశ సమగ్రతను కాపాడుకునేందుకు ప్రజలంతా ప్రభుత్వం వెంటే ఉంటామని కూటమి పార్టీల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. కాశ్మీర్లోని పహల్గాం ప్రాంతంలో చోటు చేసుకున్న ఉగ్రవాద పాసవిక చర్యను నిరసిస్తూ తెనాలి మార్కెట్ వంతెన వద్ద కూటమి పార్టీల నాయకులు మానవహారంగా ఏర్పడి శాంతియుతంగా తమ నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు నిరసన కార్యక్రమంలో పాల్గొని, ఉగ్రవాద కిరాతక చర్యను నిరశిస్తు, తమ అభిప్రాయాలను మీడియాతో పంచుకున్నారు. పాకిస్తాన్ పిరికి బంధ చర్యలకు తగు గుణపాఠం చెప్పాలన్నారు. ప్రపంచ దేశాల ముందు, పాకిస్తాన్ కుట్రల క్రమంలొ,ఒంటరై పోయిందని, పాకిస్తాన్ తీవ్రవాద చర్యలను కూడా తుదముట్టించాలన్నారు. పహల్ గామ్ దుర్ఘటన జరిగినప్పటి నుండి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఉగ్రముష్కరుల, తీరుపై తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారని, వారి ఆదేశాల మేరకు జనసేన పార్టీ ప్రజలను కలుపుకొని సంతాప దినాలను నిర్వహిస్తుందన్నారు. ప్రతి భారతీయుడు ప్రధాని మోదీ నుండి ఆశించేది, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని తుద ముట్టించడమె అన్నారు.ప్రపంచముందు పాకిస్తాన్ ను దోషిగా నిలబెట్టి, భారత్,నిర్దాక్షిణ్యంగా ఉగ్రవాదాన్ని అణిచివేయాలన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో జనసేన నాయకులతో పాటు వీర మహిళలు, బిజెపి నాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# ప్రపంచ పశువైద్య దినోత్సవం:

### పశువైద్యులు, శాస్త్రవేత్తలకు మంత్రి అచ్చెన్నాయుడి శుభాకాంక్షలు



అమరావతి (జర్నలిస్ట్ ఫైల్): ప్రపంచ పశువైద్య దినోత్సవం సందర్భంగా పశు వైద్యులు, శాస్త్రవేత్తలు, పశుసంవర్ధక శాఖ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, వ్యవసాయ మార్కెటింగ్, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పశుసంపదను కాపాడటంలో, పశు వైద్య రంగ అభివృద్ధిలో చేస్తున్న ప్రత్యేక కృషిని ప్రశంసించారు.
ప్రతి ఏటా ఏప్రిల్ నెలలో చివరి శనివారం ప్రపంచ పశువైద్య దినోత్సవం నిర్వహించబడుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశువైద్యుల అవిరామ కృషిని గుర్తించి, పశుసంపదను కాపాడటంలో వారి కీలక భూమికను గుర్తించారు.
పశుసంవర్ధన రంగం విప్లవాత్మకంగా అభివృద్ధి చెందాలని, తద్వారా వచ్చిన ఫలాలు మొదటిగా పేదలకే అందాలన్నది తన ఆకాంక్ష అని కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని సాధించేందుకు పశుసంవర్ధన రంగ అభివృద్ధిలో అందరం కృషి చేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా, పశుసంవర్ధన రంగ శ్రేయోభిలాషులకు, పశువైద్యులు, శాస్త్రవేత్తలకు అభినందనలు తెలియజేశారు.

# డి.ఎస్.సీ అర్హత శాతం తొలగించాలి నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

- వయోపరిమితి 47 ఏళ్లకు పెంచాలని డిమాండ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో డీఎస్సీ %-%2025 నోటిఫికేషన్ పై ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. డీఎస్సీ అర్హతకు కనిష్ట ఉత్తీర్ణత శాతం తొలగించాలని, గరిష్ట వయోపరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని, దరఖాస్తులో పొరపాట్ల సవరణకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని కోరింది.
ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కరణం హరికృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.
డిగ్రీ, బీఎడ్, టెట్ పూర్తి చేసి ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న లక్షలాది మంది నిరుద్యోగులకు ఈ అర్హత శాతం అడ్డుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఎస్సీకి ముందు విడుదలైన నోటిఫికేషన్లలో లాగా, కేవలం ఉత్తీర్ణతనే ప్రాతిపదికగా తీసుకోవాలని కోరారు.
2018లో విడుదలైన నోటిఫికేషన్‌లో గరిష్ట వయోపరిమితి 44 ఏళ్లుగా ఉండగా, ఇప్పటి నోటిఫికేషన్‌లో కూడా అదే కొనసాగడం సరైందికాదని, కనీసం 3 ఏళ్ల మేర సడలింపు ఇచ్చి 47 ఏళ్లుగా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగాల్లో పని చేస్తున్నవారికి కేటగిరీ రిజర్వేషన్ ఉన్నందున, జనరల్ అభ్యర్థులకు కూడా వయోపరిమితి సడలింపు ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.
డీఎస్సీ దరఖాస్తులో సాంకేతిక లోపాలు, టైపింగ్ పొరపాట్లు జరిగితే దిద్దుకునే అవకాశం లేకపోవడం వల్ల అభ్యర్థులు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే ఎడిట్ ఆప్షన్ అందుబాటులోకి తేవాలని సూచించారు.
ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌ను కలిసి తమ వినతిని తెలియజేశామని, త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# ఉత్తమ నర్సింగ్ సేవల అవార్డుల దరఖాస్తులకు ఆహ్వానం

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ గత ఆరు దశాబ్దాల్లో(ఉమ్మడి రాష్ట్రంతో కలిపి) మొట్టమొదటి సారిగా ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా మే 12, 2025న అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుతూ నర్సింగ్ సేవలకు సంబంధించి వివిధ కేటగిరీల్లో ఉత్తమ సేవల్ని అందించిన వారికి ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులు-2025 ప్రదానం చేయనుంది.
**నాలుగు కేటగిరీలు...**నర్స్ అడ్మినిస్ట్రేటర్, నర్స్ ఎడ్యుకేటర్, నర్స్ రిసెర్చర్ మరియు నర్సింగ్ సర్వీసెస్( ఎఎన్ ఎంలు, స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు) లలో ఈ అవార్డుల్ని ఇవ్వనున్నారు. అర్హత ప్రమాణాలు మరియు దరఖాస్తు మార్గదర్శకాల పూర్తి సమాచారం ఆంధ్రప్రదేశ్ నర్సింగ్, మిడ్‌వైఫరీ కౌన్సిల్( ఎపిఎన్ ఎంసి) అధికారిక వెబ్ సైట్ (hmis.ap.nic.in) లో చూడొచ్చు. తదనుగుణంగా అర్హులైన అభ్యర్థులు 30-04-2025 సాయంత్రం 5 గంటల్లోపు ప్రత్యక్షంగా గానీ లేదా పోస్టు మరియు కొరియర్ ద్వారా పంపాలని ఎపిఎన్ ఎంసి రిజిస్ట్రార్ విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో 1964లో ఎపిఎన్ ఎంసి ఏర్పడినప్పట్నించి ఉత్తమ నర్సింగ్ సేవల్ని అందించిన వారిని అధికారికంగా సత్కరించడం ఇదే మొదటి సారి.

# గుంటూరులో "మీ కోసం మేము" డాక్టర్ పేషెంట్ ఇంటరాక్షన్




**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో ప్రతి శుక్రవారం నిర్వహించే "మీ కోసం మేము" డాక్టర్ పేషెంట్ ఇంటరాక్షన్ కార్యక్రమంలో భాగంగా, సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ ఆధ్వర్యంలో రోగుల సహాయకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ స్ట్రోక్ డే సందర్భంగా "చెక్ బీపీ, స్టాప్ స్ట్రోక్" అనే అంశంపై ప్రజలకు అవగాహన కల్పించబడింది.
ఈ కార్యక్రమంలో డాక్టర్ బిందు నర్మదా, డాక్టర్ భార్గవి దేవి ప్రజలకు బీపీ చెక్ చేయించుకోవడం ఎంత అవసరమో వివరించారు. వారు ఇప్పటి జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి వల్ల బ్రెయిన్ స్ట్రోక్ రావడం సాధారణంగా మారిపోయిందని, అందువల్ల బీపీ తనిఖీ చేయించుకోవాలని సూచించారు.
సుమారు వందమంది రోగుల సహాయకులు తమ అనుమానాలను అడిగి నివృత్తి చేసుకున్నారు మరియు వారి బీపీ, షుగర్ స్థాయిలను చెక్ చేయించి వైద్యుల నుంచి సలహాలు తీసుకున్నారు.
ఇందులో భాగంగా, ఇండియన్ స్ట్రోక్ అసోసియేషన్ సభ్యులు కూడా పాల్గొన్నారు.
సూపర్డెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి, తమ జీవనశైలిని మార్చుకోవడం, తరచుగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం అవసరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో పాటించాల్సిన సాధారణ నియమావళి పట్ల కూడా సిబ్బందితో సహకరించాలని అందరిని కోరారు

# మానవ మేధస్సును సమాజ శ్రేయస్సుకే వినియోగించాలి

- సాంకేతిక పరిజ్ఞానం సమాజ హితం కోసం మాత్రమే
- నేటితరం విద్యార్థులకు అధునాతన సాంకేతిక వనరులు
- సోషల్ మీడియా పై అవగాహన కలిగి ఉండాలి : ఐ ఐ ఎస్(రిటైర్డ్) అధికారి డాక్టర్ జి.కొండలరావు, ఆంధ్ర ప్రదేశ్ పూర్వ దూరదర్శన్ వార్తా విభాగాధిపతి



గుంటూరు, నాగార్జున వర్సిటీ ( జర్నలిస్ట్ ఫైల్ ) :మానవ మేధస్సును సమాజ శ్రేయస్సుకే వినియోగించాల ని ఆంధ్ర ప్రదేశ్ పూర్వ దూరదర్శన్ వార్తా విభాగాధిపతి ఐ ఐ ఎస్ డాక్టర్ జి.కొండలరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ ,జర్నలిజం మాస్ కంమ్యూనికేషన్ విభాగాల ఆధ్వర్యంలోయునెస్కో క్లబ్ గుంటూరు వారి సమన్వయం తో జరిగిన సదస్సులో ఆయన విశిష్ట అతిథిగా కీలకోపన్యాసకులుగా పాల్గొన్నారు.'సాంకేతిక యుగంలో విద్యార్థుల బాధ్యత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం సమాజ హితం కోసం మాత్రమే నేటి యువత ఉపయోగించాలని తద్వారా మంచి ఫలితాలను పొందవచ్చని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక మాధ్యమాలను, మొబైల్, ఇంటర్నెట్ వంటి వాటి సదుపాయాలను వినియోగించుకోవడంలో అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.నేటితరం విద్యార్థులకు అధునాతన సాంకేతిక వనరులు అన్నీ అందుబాటులో ఉన్నాయని అధ్యాపకుల సలహాలు సూచనలు పర్యవేక్షణతో తమ భవిష్యత్తును ఉత్తమమైన జీవన విధానం గా మలుచుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో సైబర్ క్రైమ్ వంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు హితోపదేశం చేశారు.
ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ తాత్కాలిక ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధరరావు మాట్లాడుతూ నేటితరం విద్యా వ్యవస్థకు, నాటి తరం విద్య వ్యవస్థకు మధ్య వ్యత్యాసాలను సోదాహరణంగా వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనంపై దృష్టి సారించాలని సెల్ఫోన్ వాడకం సాధ్యం ఐన మేరకు తగ్గించాలని హితోపదేశం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణ తో కూడిన జీవన విధానాన్ని అవలంబించాలని పేర్కొన్నారు.
ఈ సదస్సులోగౌరవ అతిథి గా పాల్గొన్న వర్సిటీ రెక్టార్ ఆచార్య కే రత్నషీలామణి మాట్లాడుతూ విద్యార్థులు, ముఖ్యంగా నేటి యువత సోషల్ మీడియా పై సంపూర్ణమైన అవగాహన కలిగిఉండి , సైబర్ క్రైమ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సదస్సు సంచాలకులు కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్ పీఠాధిపతి ఆచార్య రామినేని శివరామ ప్రసాద్ ఈ సదస్సుకు అధ్యక్షత వహించారు.
ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ప్రయోజనకరమైన అంశాలపై ముఖ్యంగా నీటి సాంకేతిక యుగంలో విద్యార్థుల యొక్క పాత్రను వివరించేలా ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పాత్రికేయ విద్యా విభాగాధిపతి ఆచార్య కె జ్యోతిర్మయి మాట్లాడుతూ " సమాచారం ఎంతో విలువైనదని ముఖ్యమైనదని, ప్రతీనిత్యం ఎంతో సమాచారం ప్రసరణ జరుగుతున్నదనీ దానిని దుర్వినియోగం చేయవద్దని విద్యార్థులకు తెలియజేశారు. గత నాలుగు దశాబ్దాలకు పైగా భారతదేశ వ్యాప్తంగా పత్రికేయునిగా, ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ లో సేవలు అందిస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన ఐ ఐ ఎస్ అధికారి డాక్టర్ జి.కొండలరావు ను ఎ ఎన్ యు ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర రావు,రెక్టార్ ఆచార్య కె రత్న షీలా మణి, ఆచార్య రామినేని శివరామ్ ప్రసాద్,యునెస్కో గ్రూప్ గుంటూరు క్లబ్ నిర్వాహకులు పరమేశ్వర రావు,ఆచార్య కె జ్యోతిర్మయి ఘనంగా సన్మానించారు. ఈ అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ధ్రువపత్రాలను అందించారు.

**"యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ జి కొండలరావు నియామకం"**

డాక్టర్ జి కొండలరావు సమాజ హిత సేవలను మెచ్చి ను యునెస్కో సంస్థ యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూరు గౌరవ అధ్యక్షులుగా నియమించినది.ఆ నియామక పత్రాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర రావు ,రెక్టార్ ఆచార్య కె రత్న షీలా మణి కొండలరావు కు అందించి అభినందించారు.

# ప్రధానని పర్యటన బందోబస్తు సమీక్షలో కమిషనర్ కీలక సూచనలు



**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ):** రాజధాని అమరావతి పునర్నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం కోసం 2 మే 2025 న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటించనున్నారు. ఈ సందర్భంగా, ప్రధాన మంత్రి పర్యటనకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లపై నగర పోలీసు కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, వి.వి.ఐ.పి.లు, ప్రజలు నగరంలోని వివిధ మార్గాలు ప్రయాణించనున్న నేపథ్యంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నిర్వహణ, ఇతర ఏర్పాట్లపై చర్చించబడింది.
సమీక్షలో, నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు మాట్లాడుతూ, ప్రధాన మంత్రి పర్యటన సమయంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా, ప్రముఖుల భద్రత మరియు రూట్ మార్గాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు ఉండాలని, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు కూడా జాగ్రత్తగా చేపట్టాలని కోరారు.
ఈ సమీక్షా సమావేశంలో డి.సి.పి.లు కె.జి.వి.సరిత, తిరుమలేశ్వర రెడ్డి, ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, కృష్ణ మూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, ఏ.డి.సి.పి.లు జి.రామకృష్ణ, ఎ.వి.ఎల్.ప్రసన్న కుమార్, ఎం.రాజారావు, కె.కోటేశ్వర రావు, ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రతీ వ్యక్తి భద్రత మరియు ట్రాఫిక్ పారామితులపై సమీక్ష జరిపారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ, పర్యటనకు ఏర్పాట్లు క్రమంగా సాగించాలని సూచించారు.

# జూన్‌లో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తెనాలి తాలూకా యూనిట్ కార్యవర్గ సభ్యుల సమావేశం గుంటూరులోని గవర్నమెంట్ హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు చాంద్ బాష మాట్లాడుతూ, జూన్ మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు విజయవాడలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు హాజరవుతారని, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.
చాంద్ బాష మరోవైపు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రం సమర్పించాలని కూడా తెలిపారు. ఈ వినతిపత్రంలో ముఖ్యంగా 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సూచించారు.
ఈ సమావేశంలో గుంటూరు జిల్లా అధ్యక్షుడు చాంద్ బాష, జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, పోతురాజు గుంటూరు నగర శాఖ అధ్యక్షుడు నాగేశ్వరరావు, తెనాలి తాలూకా యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుధీర్ బాబు, మరియదాసు, విజయబాబు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదానికి భారత ప్రభుత్వం చరమగీతం పాడాలి




**తెనాలి25,(జర్నలిస్ట్ ఫైల్)** మతోన్మాద ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ విధానాలను దుయ్యబడుతూ పెహల్గాం ఉగ్రవాద దాడిలో అశువులు బాసిన వారికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ ద్వారా నివాళి అర్పించారు.
కాశ్మీర్ లోని పహెల్గామ్ లొ, పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం సాయంత్రం స్థానిక రజకచెరువు సెంటర్ నుండి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో, మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రజాసంఘాల నాయకులు తమ అభిప్రాయాలను ఉద్వేగపూరితంగా వ్యక్తం చేశారు.పాకిస్తాన్ ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తున్న తీరును నిరసించారు. పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాద పైశాచిక చర్యను ఖండిస్తూ నినాదాలు చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాద దుశ్చర్యకు, భారత ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలతొ, గుణపా ఠం చెబుతుందని ఆకాంక్షిం చారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం రోటరీ అచీవర్స్ సంకల్పం

- ఉచిత పాలిసెట్ మోడల్ పేపర్ల పంపిణీ



**గుంటూరు ( జర్నలిస్ట్ ఫైల్ ) :** పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష (పాలిసెట్ 2025)కు సిద్ధమవుతున్న విద్యార్థుల కోసం రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అచీవర్స్ చేపట్టిన సేవా కార్యక్రమం ప్రశంసనీయమవుతోంది. క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గోనుగుంట్ల వెంకట్ 350 మందికిపైగా విద్యార్థులకు మోడల్ పాలిసెట్ పేపర్లను పుస్తక రూపంలో ఉచితంగా అందించారు.
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్న ఎన్నారై విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిడికిటి తిలక్ బాబు మాట్లాడుతూ, ఇంకా ఎవరికైనా మోడల్ పేపర్లు అవసరం ఉంటే 9502054168 నెంబర్‌కు వాట్సాప్ మెసేజ్ చేయాలని సూచించారు. ఆ విధంగా మెసేజ్ చేసినవారికి పీడీఎఫ్ ఫార్మాట్‌లో మోడల్ పేపర్లు, అనంతరం 'కీ' కూడా పంపే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.
ఇప్పటికే గోనుగుంట్ల వెంకట్ నేతృత్వంలో రోటరీ అచీవర్స్ క్లబ్ ద్వారా విద్యార్థులకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మెటీరియల్ ఉచితంగా అందజేయగా, ఇప్పుడు మోడల్ పేపర్లు కూడా ఇచ్చినందుకు పాలిసెట్ రాసే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమ వేదికపైనే, ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ స్కూల్ విద్యార్థి సాయి రఘురామ్ పదోతరగతిలో 591 మార్కులు సాధించిన సందర్భంగా అభినందన సభ కూడా నిర్వహించారు. మూడు సంవత్సరాల క్రితం అచీవర్స్ క్లబ్ చేపట్టిన ఉచిత పాలిటెక్నిక్ శిక్షణ ఫలితంగా ఇప్పుడు తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, కియా మోటార్స్, బ్లూస్టార్ వంటి కంపెనీల్లో ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందని తిలక్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నల్లూరి సంబశివరావు, సెక్రటరీ విజయకృష్ణ పాల్గొన్నారు.

# పహల్గాం హంతకులను గుర్తించి కాల్చి పారేయాలి



- పాకిస్తాన్ దుశ్చర్యను ప్రతి భారతీయుడు ఖండించాలి
- కులం, మతం పేరు చెప్పి చంపడం నీచాతి నీచం
- ఉగ్ర దాడిపై తీవ్రంగా స్పందించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** కాశ్మీర్ లోని పహల్గాం లో దారుణ మారణకాండ సృష్టించిన ఉగ్రదాడిపై రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తీవ్రంగా స్పందించారు. పహల్గాం లో అమాయకుల ప్రాణాల ను బలిగొన్న ఉగ్రవాదులను గుర్తించి కాల్చి పారేయాలని అన్నారు.
శుక్రవారం వెలగపూడి సచివాలయంలో మీడియాతో మంత్రి మాట్లాడారు. దేశంలో పుట్టిన ప్రతి భారతీయుడు పహల్గాం లో జరిగిన దుశ్చర్యను ఖండించాలని, దారుణాతి దారుణంగా అరాచకం సృష్టించిన ఉగ్రవాదులకు నిలయమైన పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాలన్నారు.
వేసవిలో చల్లని ప్రాంతమైన కశ్మీర్లో సంతోషంగా, సుఖంగా, కుటుంబ సభ్యులతో ఆహ్లాదంగా గడిపేందుకు వెళ్లిన వారిని టార్గెట్ చేసి చంపడం దుర్మార్గమని అన్నారు.
ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి , కొత్తగా పెళ్లి చేసుకున్న వారి ని కూడా చంపడం నీచాతి నీచమని అన్నారు.మతం పేరు చెప్పి, కులం పేరు చెప్పి చంపడం భారతదేశంలో ఎప్పుడూ అలాంటి సంస్కృతి లేదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.
నేరస్తులకు మతం ఉండదని, ఏ మతానికి చెందిన వారైనా, ఏ సొసైటీ కి చెందిన వారైనా ఇలాంటి దుర్మార్గాలకు పాల్పడితే తీవ్రంగా స్పందించి ఉగ్రవాదులపై చర్యలు తీసుకోవాల్సిందేనని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇళ్ల స్థలం మంజూరు చేయాలి



**ఘంటసాల ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు, పదవ తరగతిలో 95% పైగా మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆయన ఈ మేరకు శుక్రవారం ఘంటసాలలో జరిగిన సత్కరణ కార్యక్రమంలో మాట్లాడారు.
ఈ కార్యక్రమంలో, పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన డి.జయ సింధూన (573), చరణ్ తేజ (567), ఆకాష్ (561), స్రవంతి (534), నాగ కుమారి (524), సంజన (521)లను ఘనంగా సత్కరించారు.
సురేష్ బాబు మాట్లాడుతూ, "పల్నాడు జిల్లా నాదెండ్ల ప్రభుత్వ పాఠశాలలో చదివి 593 మార్కులు సాధించిన అమూల్యకు కలెక్టర్ అరుణ్ బాబు ఎకరంపొలం మంజూరు చేయడం చాలా స్ఫూర్తిదాయకం. అందువల్ల, 95% మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ఇళ్ల స్థలం మంజూరు చేయాలని నేను కోరుతున్నాను" అన్నారు.
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా ప్రోత్సాహక కార్యక్రమాలు చేపట్టాలని సురేష్ బాబు అన్నారు. ఆయన, "నిరుపేద విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారికి సమర్థవంతమైన ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉంది" అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో, ట్యుటోరియల్స్ నిర్వాహకురాలు మెరుగు ప్రశాంతి అధ్యక్షతన డి. కోటయ్య, మెరుగు వేణుగోపాలరావు, పి. గోవర్ధన్ రావు, ఎస్. సుబ్రహ్మణ్యం, మేడేపల్లి సుబ్బారావు, ఎం. వెంకటేశ్వరరావు, దివ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467